


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 161 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 09 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్



1959 - 2024

దివంగత షఫీఉల్లా ఖాన్

మాజీ మేనేజింగ్ ఎడిటర్

## హిమాచల్ వరద ప్రాంతాల్లో


# ప్రధాని ఏరియల్ సర్వే



### తక్షణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పన, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పన పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.





## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం

# అందించండి

### వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

### రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్9(సమయజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు.ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు.

## హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి

### నిరుద్యోగులకు న్యాయం చేయాలి గ్రూప్-1 పరీక్షలు తిరిగి

### నిర్వహించాలి హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్9(సమయజ్యోతి):**




టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా మూర్ఖంగా ముందుకు పోయిందని కేటీఆర్ విమర్శించారు.

## కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

### నల్లగొండలో నమోదైన కేసుల కొట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్9(సమయజ్యోతి):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. నల్గొండలో వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో నమోదైన మూడు కేసులను కొట్టివేసింది హైకోర్టు. గతేడాది జరిగిన పదోతరగతి పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్‌పై కేటీఆర్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుల మేరకు మూడు పోలీస్ స్టేషన్‌లలో కేటీఆర్‌పై వేర్వేరుగా కేసులు నమోదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేటీఆర్ తమ పేర్లను ఎలా చెబుతారని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేటీఆర్‌పై కేసులను నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులను కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు కేటీఆర్.



## ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ నివాళి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్9(సమయజ్యోతి):**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.



## కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

### అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**



కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళు లర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం.

## రాజశేఖర్ రెడ్డి బతికుంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో

# తలదించుకునేవాడు

**హైదరాబాద్ :సమయజ్యోతి**



దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి బతికుంటే రేవంత్ రెడ్డి అబద్ధాలు విని సిగ్గుతో తల దించుకునే వాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్.దిలీప్ రావ్

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్.దిలీప్ రావ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, ఎన్.దిలీప్ రావ్ కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్ రావ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల,వేముల పుష్పలత, రాష్ట్ర కార్యదర్శి గండు వెంకటేశ్వర్లు,రాష్ట్ర సంయుక్త నీలం వెంకట మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, అరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

## రాజశేఖర్ రెడ్డి బతికుంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో

# తలదించుకునేవాడు

ఒకరు ఏమో కాళేశ్వరం తిట్టుడు మరొకరు కాళేశ్వరం మొక్కుడు.. రూ. 7000 కోట్లతో నువ్వు ప్రారంభించబోతున్న ఈ పథకం కాళేశ్వరం నీళ్లతో కాదా..? మల్లన్న సాగర్ కట్టింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంట.. మల్లన్నసాగర్ 2008, 2009లో రాజశేఖర్ రెడ్డి కట్టిండు అని అంటున్నాడు.. అనంతగిరి 1.70టీఎంసీ, ఇమాంబాద్ రిజర్వాయర్ 1.5 టీఎంసీ, తడకపల్లి రిజర్వాయర్ 1 టీఎంసీ, తిప్పారం రిజర్వాయర్ 1 టీఎంసీ అన్ని కలిపి ఐదు టీఎంసీలే.. ఐదు టీఎంసీలు మాత్రమే ప్రాణహిత చేవెళ్ల డీపీఆర్‌లో ప్రతిపాదించారు.. మల్లన్న సాగర్ కెపాసిటీ 50 టీఎంసీలు.. కేంద్ర ప్రభుత్వానికి 2008లో డీపీఆర్ పంపితే 2012లో డీపీఆర్‌ను తిప్పి పంపింది సీడబ్ల్యూసీ. ఈ ఐదు టీఎంసీల సామర్థ్యంతో 16 ఎకరాలకు నీళ్లు పారవు. రిజర్వాయర్లకు కెపాసిటీ పెంచుకోండి అని డీపీఆర్‌ను రిజెక్ట్ చేసింది సీడబ్ల్యూసీ. రాజశేఖర్ రెడ్డి బతికుంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో తలదించుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు.సాగునీటి అవసరాల కోసం కేసీఆర్ 50 టీఎంసీల మల్లన్న సాగర్ నిర్మించారు. ఇదే రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ కట్టవద్దని 48 గంటలకు దీక్ష చేసిండు.. 2016లో మల్లన్న సాగర్ కట్టాలంటే ప్రజలందరూ రెఫరండం తీసుకుని కట్టాలని దీక్ష చేసిండు అప్పుడు రేవంత్ రెడ్డి.. మల్లన్న సాగర్ కడితే ఆ ప్రాజెక్టు కింద ఒక్కొక్క రైతుకు రెండు ఎకరాలు పండే భూమిని ఇవ్వాలి అని అన్నాడు.. మూసీలో దాదాపు 300 ఇళ్లు ఖాళీ చేయించిండు రేవంత్ రెడ్డి.. అడ్డుకునే తెలివి నీది రేవంత్ రెడ్డి మల్లన్నసాగర్‌కు అడ్డం పడ్డది నువ్వు.. మల్లన్న సాగర్‌లో ప్రజలందరినీ ఒప్పించి మెప్పించి 99 శాతం ప్రజలు కాన్సెంట్ అవార్డు ఇష్టపూర్వకంగా ఇచ్చారు.. మూసీలో మొన్న 300 ఇళ్లను కూలగొట్టిన రేవంత్ రెడ్డి.. చివరికి కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్ రూమ్‌లు మాత్రమే వాళ్ళకి ఇచ్చి ఒక రూపాయి కూడా ఇవ్వలేదు.. మల్లన్న సాగర్‌లో భూమి కోల్పోయిన వారికి అమ్ముకునే హక్కులతో కూడిన 250 గజాల్లో సొంత ఇంటిని కట్టించినం రేవంత్ రెడ్డి మేము.. రెండున్నర లక్షల ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ ఇచ్చినం. 18 దాటిన వారికి కూడా నష్టపరిహారం ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మూసీలో ఖాళీ చేయించిన వారికి రూ. 25 వేల చెక్కు ఇచ్చిండు.. ఆ చెక్కులు కూడా బౌన్స్ అయినయ్.. కేసీఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్న సాగర్ నిర్వాసితులకు కట్టించాడు.. మూసి నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.నువ్వు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఒక దీక్షతో మల్లన్న సాగర్ కట్టిండు. మల్లన్న సాగర్ ఈరోజు హైదరాబాద్‌కి, రైతులకు ఒక వరంగా మారింది.. నోరు ఉంది కదా అని గావుపెట్టినంత మాత్రాన అబద్ధాలు నిజాలు కావు.. నిజాలు అబద్ధాలు కావు.. మల్లన్న సాగర్ కాళేశ్వరంలో భాగం కాదన్న విషయాన్ని అబద్ధంగా మార్చే ప్రయత్నం చేస్తున్నావు రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌కు బీఆర్ఎస్ ఒక చుక్క మంచినీళ్లు తేలేదు అని మరో అబద్ధం చెప్పిండు రేవంత్ రెడ్డి.. మంచినీటి కోసం హైదరాబాద్‌లో నీటి యుద్ధాలు జరిగేది. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత రూ. 7,000 కోట్లను హైదరాబాద్ మంచినీటి కోసం ఖర్చు చేశాం. మీరు ఎల్లంపల్లి నుండి హైదరాబాద్‌కు తెచ్చే మంచినీటి పథకం 2008లో ప్రారంభమై ఏడేళ్లయినా పూర్తి కాలేదు.. ఎల్లంపల్లి నుండి హైదరాబాదుకు మంచినీళ్లు తెచ్చే లైన్‌లో రైల్వే, మిలిటరీ ల్యాండ్ల పర్మిషన్లు పెండింగ్ ఉంటే రెండు సంవత్సరాల్లో రైల్వే అధికారులను, మిలిటరీ అధికారులను ఒప్పించి మెప్పించి హైదరాబాద్‌కు వాటర్ సప్లై స్కీమ్‌ను పూర్తి చేశామని హరీశ్‌రావు గుర్తు చేశారు.కృష్ణ ఫేజ్ 4 పనులను కూడా పూర్తి చేసి కృష్ణ నీళ్లను కూడా హైదరాబాద్ తెచ్చింది కేసీఆర్.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 1600 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 56 రిజర్వాయర్లు, 2600 కిలోమీటర్ల పైప్ లైన్లు వేసినం.. ఓఆర్ఆర్ ఫేస్ వన్, ఫేస్ టూలో 2000 కోట్లు ఖర్చు చేసి ఓహెచ్ఎస్ఆర్ పైపులైన్లు వేసాము. నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి కూడా నీళ్లు తీసుకోవాలని.. భవిష్యత్తులో వందేళ్ల కోసం నాగార్జునసాగర్ నుండి 60 టీఎంసీల నీళు తీసుకోవాలని సుంకిశాలను ప్రారంభించినం. మీరు ప్రాణహిత చేవెళ్ల రంగారెడ్డి జిల్లాలో పెట్టింది 1,50,000 ఎకరాలకే.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ఆరు లక్షల 50వేల ఎకరాలకు మేము ప్రతిపాదించాము.. వికారాబాద్, పరిగి, తాండూర్.. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో లేవు.. కృష్ణా నదిలో నీటి వాటా కోసం రంగారెడ్డి కృష్ణా పరివాహక ప్రాంతంలో వస్తుంది.. సప్లిమెంటేషన్ చూపిస్తే ట్రిబ్యునల్ ముందు మన వాదన వీగిపోయే అవకాశం ఉంటుందని. కృష్ణా నదిలో మాకు వాటా ఉందని గ్రావిటీ ద్వారా ఉద్దండపూర్ రిజర్వాయర్ నుండి 6.5లక్షలు ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రతిపాదన చేశాం. 2014లో అసెంబ్లీలో బిల్లుపై చర్చలో రేవంత్ రెడ్డి ఏమన్నరో చూద్దాం.. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ. 5000 కోట్లు ఖర్చు చేసి తట్టెడు మట్టి కూడా ఎత్తలేదు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్నాడు.. నిన్నేమో 2008-09లో మల్లన్న సాగర్ రాజశేఖర్ రెడ్డి కట్టిండు అని మరో అబద్ధం చెపుతున్నాడని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.సెక్రటేరియట్‌కి కూడా పునాదిరాళ్లు నేనే మోసా అంటాడేమో. అమరవీరుల స్థూపానికి కూడా నేనే మేస్త్రి అని అంటాడు.. జిల్లాల్లో కట్టిన కలెక్టరేట్లను కూడా కాంగ్రెస్ కట్టిందని అంటే కూడా ఆశ్చర్యపోవాల్సిందే లేదు..

# ప్రజల స్వరంగా, నిరసనకు ప్రతీకగా నిలిచిన కాళోజీ

**సమయజ్యోతి, వరంగల్, సెప్టెంబర్ 9:**

కాళోజీ నారాయణరావు జయంతి మరియు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రముఖులు, న్యాయ మూర్తులు, న్యాయ వాదులు కలిసి మహాకవి కాళోజీకి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం వరంగల్ కోర్టు ప్రాంగణంలోని అంబేద్కర్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమాన్ని వరంగల్ మరియు హనుమకొండ బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలుస సుధీర్ అధ్యక్షత వహించగా, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, “తెలుగు సాహిత్యంలో ప్రజా చైతన్య కవిత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా, నిరసన స్వరానికి ప్రతీకగా కాళోజీ నిలిచారు. ఆయన రచనలు సమాజంలో మార్పు తీసుకువచ్చాయి. ప్రాంతానికి గానీ, తత్వానికి గానీ కట్టుబడి ఉండకుండా విశ్వ మానవతావాదిగా నిలిచారు” అని కొనియాడారు. హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. పట్టాభి రామారావు గౌరవ అతిథిగా మాట్లాడుతూ, “కాళోజీ ఎప్పటికీ శోషణను సహించలేదు. విప్లవాత్మక కవిత్వం ద్వారా వేల మందిలో చైతన్యం రేపారు. న్యాయవాదులు,



విద్యార్థులు, సాధారణ ప్రజానీకానికి ఆయన మాటలు ఇప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాయి” అని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ మేధావి ప్రొఫెసర్ బన్న ఐలయ్య మాట్లాడుతూ, “కాళోజీ సాహిత్యం సామాజిక న్యాయాన్ని, భాషా గౌరవాన్ని సమర్థంగా ప్రతినిధ్యం వహించింది. ఆయన కవిత్వం తెలంగాణ భాషను, సంస్కృతిని ప్రపంచానికి చాటింది. ఆయన జీవితం భాషాపరమైన, సామాజిక, రాజకీయ అన్యాయాలపై సాగిన నిరసన యాత్ర” అని వ్యాఖ్యానించారు. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలుస సుధీర్ మాట్లాడుతూ, “కాళోజీ ప్రజల భాషకు అండగా నిలిచారు. తెలంగాణ మాండలికానికి గౌరవాన్ని తీసుకొచ్చారు. సాధారణ ప్రజల పోరాటాన్ని తన కవిత్వంలో ప్రతిఫలింప జేశారు. ఆయన నిజమైన మానవతా వాదిగా అన్యాయాలకు ఎదురైనారు” అని చెప్పారు. తెలుగు భాషా సేవల పట్ల కృతజ్ఞతగా, కాకతీయ విశ్వవిద్యాలయం సీనియర్ విశ్రాంత ప్రొఫెసర్ బన్న ఐలయ్యకు ఇరు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు బార్ అసోసియేషన్ నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఆయన స్పందిస్తూ, “ఈ సత్కారం నాకోసం కాదు, తెలుగు భాష కోసం. భాష యొక్క వైభవాన్ని గుర్తించి, దానికి సేవ చేసినవారిని గౌరవించడం ఒక గొప్ప చర్య” అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల సభ్యులు, అధిక సంఖ్యలో సీనియర్ న్యాయవాదులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని, కాళోజీ నారాయణరావు గారి పట్ల తమ గౌరవాన్ని నివాళులతో తెలియజేశారు. వారి ఉమ్మడి పాల్గొనడం ఈ వేడుకను మరపురాని ఘట్టంగా మార్చింది.

# కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళులర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు- రైట్ అందర్నీ కలుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికపై జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్ రెడ్డి వన్నె తెస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అంకితభావం ఉందన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

మొదటిపేజీ తరువాయి

# హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి

నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్ని పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకి, లాఠీఛార్జీలకి గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలను, సాక్షాదారులను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతుందని కేటీఆర్ అన్నారు. లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటు-న్న రేవంత్ రెడ్డి, ఈ కోర్టు తీర్పునకు మీ సమాధానం ఏంటి? హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకు మాదిరిగా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు తన తీర్పు ద్వారా అడ్డుకట్ట వేయడం చారిత్రక నిర్ణయమని ఆయన అన్నారు. ‘ఎన్నికల ముందు, తర్వాత ఉత్త మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు ద్వారా బుద్ధి కలగాలని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడం, అక్రమాలు లేకుండా పరీక్షలను ఎలా నిర్వహించా లో కూడా చేతగాని ఈ ప్రభుత్వ అసమర్థతను రాష్ట్ర యువత, విద్యార్థులు గుర్తిస్తున్నారన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్

చేశారు. అనవసర పట్టుదలకు పోకుండా హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును వెంటనే అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. ఈ అంశంలో విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని కేటీ-ఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

# వంగిన విద్యుత్ స్తంభాలు పొంచి ఉన్న ప్రమాదం

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 09 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ సమీపం లో ఇచ్చోడ సొనాల ప్రధాన రహదారి రెండు వైపుల 11 కే వి స్తంభాలు వంగి ఉన్నవి విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా స్పందించడం లేదు స్తంబాలు కూలి ప్రధాన రహదారి పై పడితే ప్రమాదాలకు ఆస్కారం ఉంది విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు



# 12 లక్షలతో భూగర్భ మురుగునీటి పైప్ లైన్

## కార్పొరేటర్ పుష్పానగేష్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

శ్రీనివాసా నగర్ కాలనీ 9 వ బ్లాక్ లో 12 లక్షల ఖర్చుతో భూగర్భ మురుగునీటి పైప్ లైన్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ పుష్పానగేష్ తెలిపారు గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంకా ఉండడం వల్ల రోజురోజుకు డ్రైనేజీ సమస్య పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ కార్యక్రమంలో సమస్యను గుర్తించి జలమండలి అధికారులతో మాట్లాడి సుమారు 12.00 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు కార్పొరేటర్ పుష్పానగేష్ తెలిపారు స్థానిక ప్రజలతో కలిసి మంగళవారం పనులు ప్రారంభించామని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తెలిపారు మా సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ దంపతులకు కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు డ్రైనేజీ పనులు పూర్తికాగానే సీసీ రోడ్ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు వారితో సీనియర్ నాయకులు హబీబ్ భాయ్ మైనార్టిటీ అధ్యక్షులు హబీబ్ జానీ పీటర్ పాల్స్ మాజీ ఏఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్ రాంజీ సామ్రాట్ కృష్ణ వివేక్ శ్రీనివాస్ రఫీ జియ్యారి కుమార్ రమేష్ సుంకు స్వామి రాజు రఫీ షఫి తదితరులు పాల్గొన్నారు



# కాళోజీ జయంతి వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి కావేటి పరుశరాములు ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ సంఘం నాయకులు కాశోల్ల దుర్గాప్రసాద్, మైసయ్య, పర్శరాములు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్, డీవైఎస్ఓ రామ్ దాస్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత, కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి, అన్సర్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దయానీయం.. సాయం అందించండి..



సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో అనారోగ్యంతో సంఘం కనకయ్య మృతి చెందారు. అనారోగ్యం కారణము ఆర్థిక ఇబ్బందులు అదేవిధంగా కుటుంబ పరిస్థితి దయానీయంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఎవరైనా ఇతని కుటుంబానికి ఏమైనా ఆర్థిక సహాయం తోచినంత చేయదలచుకున్న వారు, ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. గడ్డం నర్సింలు 98498 16490, 9963567996

# ప్రభుత్వ భూమిలో స్థల వివాదం.. 144 సెక్షన్ విధింపు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము వెంకట్రావు పల్లెలో మంగళవారం భూమి వివాదం కారణంగా బిఎన్ఎస్ సెక్షన్ 163 (144 సెక్షన్) వర్తింప చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు పోలీస్ అధికారుల సూచనల ప్రకారం బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 వెంటనే అమలు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రైతులు ప్రభుత్వ భూమిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సుమారు 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లుగా, దానిలో కొందరు ప్రైవేటు వ్యక్తులు, భూమి కబ్జా చేయడానికి అక్రమంగా నాటిన చెట్లను తొలగించాలనే అంశంపై వివాదం తలెత్తింది. బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామస్తులకు మద్దతుగా నిలిచారు. ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులను శాంతింప చేయడానికి కృషి చేశారు. ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల కొరకు దరఖాస్తుల స్వీకరణ కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

మద్య మానేరు ప్రాజెక్టు ముంపు గ్రామాలు కొదురుపాక, వరదవెల్లి, నిరోజుపల్లి గ్రామాల నిర్వాసితుల నుంచి ఇందిరమ్మ ఇండ్ల పట్టాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కొదురుపాక, వరదవెల్లి, నిరోజుపల్లి గ్రామాల నిర్వాసితులు ఎవరైతే ఆర్ %డ% ఆర్ పట్టా ధ్రువీకరణ పత్రం పొంది ఉన్నారో వారు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈనెల 10, 11 తేదీల్లో గ్రామసభల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు.

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 09 బజార్ హత్నూర్

బేల మండల కేంద్రంలోని కీర్తన డిగ్రీ కాలేజి లో కాళోజి నారాయణ రావు జయంతి పురస్కరించుకుని తెలంగాణ భాష దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.వరప్రసాద రావు మాట్లాడుతూ తెలంగాణ యాస బాష ఒక్కపుడు పూర్తిగా నిర్లక్ష్యం గురి చేయబడింది అని మన ప్రభుత్వం వచ్చిన తరువాత వరంగల్ లో ని ఆరోగ్య విశ్వ విద్యాలయం కి కాళోజి పెరు పెట్టుకోవడం జరిగింది అని ప్రతి ఒక్కరు మన బాష మన యాస లో మాట్లాడాల్సిన అవసరం ఎంత అయిన ఉంది అని అన్నారు.. తరువాత తెలుగు అధ్యాపకులు గెడం సంజీవ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా గెడం ప్రవీణ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి సాగర్ ఐ సి సి చైర్మన్ శ్రీ మతి పుష్ప ఐ సి సి సభ్యులు ప్రియాంక సీనియర్ అధ్యాపకులు కిష్టారెడ్డి ఆమోల్ బిందు సౌందర్య విజయ అనికేత్ విద్యార్థులు పాల్గొన్నారు



# మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండలం కేంద్రంలో తేజశ్రీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్,ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# ఆన్లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగ పరుచుకోవాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ఆన్ లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బోయిన్ పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో



ప్రారంభం అవుతాయని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మాడల్ స్కూల్ లో విద్యార్థులకు ఫ్యాన్లు లేవని తెలుపగ వెంటనే 50 ఫ్యాన్లు మంజూరు చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తాసిల్దార్ ఎంపీడీవో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332

సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# స్థానిక సమరంపై మీనమేషాలు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్‌ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టంచడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు... భూములను చెరపట్టడం కావచ్చు.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్‌ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామ స్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా.. వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికి సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# ఘనంగా కాళోజి జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్**

మండల కేంద్రంలో గల స్థానిక ఆదర్శ పాఠశాలలో తెలంగాణ భాష దినోత్సవాన్ని కాళోజీ నారాయణ రావు జన్మదినం పురస్కరించుకొని. విద్యార్థినీ, విద్యార్థులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా ఉపన్యాసాలు, చిత్రలేఖనం రంగోలి, క్విజ్ మరియు నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపాల్ మాట్లా డుతు తెలంగాణ బాష దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు సుప్రజ, ఇందిర సంపత్ రాచర్ల ప్రవీణ్ పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు



# బాధితులకు కంది శ్రీనివాస రెడ్డి పరామర్శలు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

బాధలో దుఖంలో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెబుతూ అండగా నిలబడతారు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి.ఆప్తులను కుటుంబ సభ్యులను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న కుటుంబాలకు,అనారోగ్యంతో బాధపడుతున్న వారి చెంతకు వెళ్లి పరామర్శించి నేనున్నానంటూ కొండంత భరోసా కల్పిస్తారు.ఆదిలాబాద్ పట్టణంలోని ఓల్డ్ హౌజింగ్ బోర్డ్ కు చెందిన నానాజీ బెదోడ్కర్ గుండె పోటుతో మరణించడంతో మంగళవారం ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు.విద్యానగర్ కాలనీకి చెందిన బద్దం రమ అనారోగ్యతో మృతి చెందడంతో ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం కంది శ్రీనివాస రెడ్డి దగ్గరి బంధువు భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన గోపిడి నాగారెడ్డి సతీమణి గోపిడి అనిత ఇటీవల మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లి నాగారెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,సామ రూపేష్ రెడ్డి,మల్లన్న యాదవ్,తమ్మల చందు,దేరా కృష్ణారెడ్డి,నరేష్ రెడ్డి,అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమరచింతలో బిజెపి సంబరాలు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

17 వ,ఉప రాష్ట్రపతిగా ఎన్. డి. ఏ బలపర్చిన సి. పి. రాధాకృష్ణన్ ఇండి కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి పై 152 ఓట్ల ల మెజారిటీ తో గెలుపొందారు. సీ.పీ. రాధా కృషన్ కు 452 ఓట్లు రాగ, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చినవి. ఈ ఎన్నికకు బి. ఆర్. ఎస్.,బి జె. డి శిరోమణి, ఆకలిదళ్ సభ్యులు దూరంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతి గా బిజెపి పార్టీ బలపర్చిన సీపీ రాధా కృష్ణన్ ఎన్నిక పట్ల అమరచింత పట్టణం లో బిజెపి శ్రేణులు బాణాలు కాల్చి మిఠాయిలు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షురాలు డాక్టర్ మంగ లావణ్య ఆంజనేయులు, బిజెపి సినియర్ నాయకులు మాజీ ఎంపీటిసి మెర్వ రాజు, బిజెపి సినియర్ నాయకులు క్యామ భాస్కర్, ఏం. అశోక్ కుమార్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, మెర్వ అనిల్, రాకేష్ శెట్టి, సిద్దు రాములు, ఎం. విజయ్ యాదవ్, హనుమంత్ రెడ్డి, క్యామ భారత్, బాబు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంగళి అనిల్, పి. ఉషన్న, మెర్వశీను, కొంగరి కృష్ణ మూర్తి, మంగ అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అమరచింత లో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మున్సిపల్ కార్యాలయంలో ప్రజా కవి శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవం నిర్వహించడం జరిగినది. మున్సిపల్ కమిషనర్ సి. హెచ్.నాగరాజు కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ ఎండీ యూసుఫ్, సీనియర్ అసిస్టెంట్ ఆర్. ఐ. గంధం ఆంజనేయులు, కార్యాలయపు సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# “అన్యాయాన్ని ఎధిరించిన ధిక్కార స్వరం కాళోజీ”

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**



ప్రముఖ కవి,రచయిత మాటల మాంత్రికుడు ,ధిక్కార స్వరాన్ని వినిపించి, అందరి గొడవ ను తన గొడవ గా భావించిన అక్షర యోధుడు మన “కాళోజీ నారాయణ రావు 112వ జయంతి ని గణపురం ఉన్నత పాటశాల లో హ్యూమన్ ట్రాఫికింగ్ మీద జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ టీచర్లకు రెండు రోజుల పాటు జరుగుతున్న శిక్షణ లో నిర్వహించారు.జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ మరియు టీచర్స్అందరూ కాళోజీ చిత్ర పటానికి పూల మాల వేసారు. నివాళులు అర్పించారు అనంతరం కాయిత లక్ష్మణ్ మాట్లాడుతూ కాళోజీ తెలంగాణ ప్రజల ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడని, ఆయన రాజకీయ సాంఘికచైతన్యాల సమాహారం అని అన్నారు. కవిత్వం వ్రాసిన ప్రజాకవి అని, హక్కులడిగిన ప్రజల మనిషని, ఉద్యమం నడిపిన ప్రజావాదని, మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి,గొంతుక కాళోజి అని అన్నారు.పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి అని,నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడని ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా చేసి గౌరవిస్తున్నదని వారు తెలిపారు.వారిని ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలని అన్నారు. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ అని ‘అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి–అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి అని, అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు’ అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ అని ‘నా గొడవ’ పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తి గడించారని ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ అన్నారు.ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక అని చెప్పడం కాక పుటక నీది–చావు నీది–బతుకంతా దేశానిదీ అన్నారని , వీరి జీవిత చరిత్ర ని ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలిని అన్నారు.ఈ కార్యక్రమం లో శిక్షణ లో ఉన్న టీచర్స్ కామిడి సతీష్ రెడ్డి సందీప్ రెడ్డి అంకుస్ అనిల్ కుమార్ కిషన్ నాయక్ రవీందర్ జై రాజు పాకాల శ్రీనివాస్ రెడ్డి నల్ల శ్రీధర్ రెడ్డి బజన్ లాల్ దేవు సింగ్ సరళ దేవి మాలతి జ్యోతి భుజేంద్ర చారి తిరుమల మేరీ బాయి కుమార స్వామి స్వాతి శ్యామ్ ప్రవీన్ రెడ్డి సుధాకర్ రెడ్డి,వెంకటేశ్వర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎమ్మెల్యే మేడి సత్యం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

పాడి గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, చొప్పదండి ఎమ్మెల్యే మేడి సత్యం అన్నారు. మంగళవారం వారూ బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ డైరీ (పైలెట్ ప్రాజెక్టు) క్రింద పాడి గేదెల పంపిణీ చేశారు. కాళోజీ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులంలో సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ద్వారా 19 మంది లబ్ధిదారులకు 38 గేదెలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఒక్కో కేంద్ర ద్వారా దాదాపు 12 లీటరు పాలు వస్తాయని , రోజుకు ఒక్కో గేదే పై 1000 రూపాయల పైగా సంపాదించే అవకాశం ఉందని అన్నారు.గేదెల పంపిణీ కార్యక్రమం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న కుటుంబాలు పేదరికం నుంచి బయటపడే ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రతి లబ్ధిదారులకు రెండు గేదెలను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో రోజుకు 2000 వరకు సంపాదించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు. పాడి రైతులు స్వయంగా వెళ్లి గేదెలను కొనుగోలు చేసి తీసుకుని రావడం జరిగిందని అన్నారు. గేదెల కోసం అవసరం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు . ప్రతి లబ్ధిదారుడికి గేదె ఆరోగ్యం ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ కరపత్రం అందించాలని కలెక్టర్ సూచించారు. పాడి గేదెల ఆరోగ్యం పట్ల లబ్ధిదారులు అప్రమత్తంగా ఉండాలని, వెటర్నరీ డాక్టర్ల సూచనలు సూచన తప్పకుండా పాటించాలని , నాణ్యమైన దాన పశువులకు అందజేయాలని కోరారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమాజంలో అత్యంత వెనుకబడిన దళితులను ఆదుకోవడానికి మంచి విద్య అందించడంతో పాటు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. పేద వర్గాలు చదువుకునే గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మెటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. గతం కంటే రెట్టింపుగా విదేశీ విద్యకు రేవంత్ సర్కార్ నిధులు విడుదల చేస్తుందని, గత సంవత్సరం 500 మంది వరకు దళిత వర్గాల బిడ్డలకు విదేశాలలో చదువుకునేందుకు 20 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.యంగ్



ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ద్వారా దళిత వర్గాల విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పనకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో క్యాబినెట్ లో నలుగురు దళిత వర్గాలకు చెందిన నాయకులకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ క్రింద మన సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా యూనిట్లు గ్రౌండ్ చేయడం జరిగిందని, సిరిసిల్ల జిల్లాలో మానవతా దృక్పథంతో ఆలోచిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసే కలెక్టర్ ఉండటం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, ప్రజలకు సేవలు అందిస్తున్న కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. యూరియా సమస్యను చాకచక్యంగా పరిష్కరించడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఇంటి పెద్ద లాగా జిల్లా కలెక్టర్ పని చేస్తున్నారని అన్నారు. బోయిన్పల్లి మండలంలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికి పాడి గేదెలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పంటలు పెరిగితే పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయని అన్నారు.ముందుగా 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం కుదురుపాక లోని పశు వైద్యశాల ఉపకేంద్రాన్ని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 09.**

కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ప్రజల హృదయాలకు హత్తుకునేలా, తెలంగాణ యాసలో కవితలు రాసి ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. ఆయన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు అందజేసిందని గుర్తుచేశారు. కాళోజీ పుట్టినరోజుని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా భావితరాలకు వారి గొప్పతనం చేరువవుతుందని అదనపు కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నరసింహారెడ్డి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, మోహన్ సింగ్, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 09 :**

ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (న్యూ కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. అంతకుముందు వర్ని చౌరస్తాలో గల కాళోజీ విగ్రహానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ అంకిత్, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఆర్ డిఏ, పంచాయతీ రాజ్ , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వెయిట్ మేనేజ్మెంట్ యూనిట్, సెగ్రికేషన్ షెడ్, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షించి పలు సూచనలు చేశారు. జిల్లాలో పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు. మన జిల్లాలో 26 గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణం ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ముందుగా రెండు వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న ఆవాసాలకు మొదటి ప్రాధాన్యతగా, 1500 జనాభా ఉన్న ఆవాసాలకు తదుపరి ప్రాధాన్యతగా జిపి బోనా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. సిరిసిల్ల వేములవాడలో కోటి 28 లక్షల రూపాయలతో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ క్రింద జిల్లాకు మంజూరైన 7 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ గ్రౌండ్ వచ్చేసి పూర్తిచేయాలని అన్నారు. నూతన పంచాయతీలలో సెగ్రిగేషన్ షెడ్లు ఉపాధి హామీ నిధులతో నిర్మించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి నెల త్రాగునీటి తరఫున పై సమీక్ష నిర్వహించుకుని స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, జల్ జీవన్ మిషన్ పథకాలను వినియోగించుకుంటూ అవసరమైన కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేస్తూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో 100% టాయిలెట్ , త్రాగునీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డిఆర్డిఏ శేషాద్రి, డిడబ్ల్యు ఓ లక్ష్మీరాజ్యం, ఈఈపిఆర్ సుదర్శన్ రెడ్డి, డిపిఓ షరీఫుద్దీన్ ఆర్అండ్ బి అధికారులు పాల్గొన్నారు.



# ఇవ్ టీజింగ్ చేస్తే.. షీ టీంకు సమాచారం ఇవ్వాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్ చేసినా షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుళ్లు, విగ్నేష్, సుమతి విద్యార్థులకు సూచించారు. బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ షీ టీం నెంబర్ 8712659795 కు లేదా 100కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం డీ.కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# విద్యార్థినికి లయన్స్ క్లబ్ సైకిల్ వితరణ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**



బాల్కొండ లైన్స్ క్లబ్ ప్రతినిధులు కిసాన్ నగర్ పాఠశాల విద్యార్థిని మీనాక్షికి సైకిల్ వితరణ చేశారు. ఆమే, వేంపల్లి నుండి కిషన్ నగర్ కు కాలి నడకన విచ్చేస్తూ అసౌకర్యానికి గురవడాన్ని గుర్తించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు సేవాభావంతో సైకిల్ అందజేయడంతో జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం లైన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంత్యక్రియలలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 09 బజార్ హత్నూర్**

ఇచ్చోడ మండల కేంద్రనికి చెందిన ఏనుగు నరసింహా రెడ్డి మంగళ వారం ఉదయం తెల్లవారు జామున ఇందల్ వాయ్ టోల్ ఫ్లాట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏనుగు నరసింహా రెడ్డి అంతిమ యాత్రలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని నివాళ్లు అర్పించారు



# వరద నష్టం పై నివేదికలు సిద్ధం చేయాలి

## : కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 09.**



జిల్లాలో ఇటీవలి భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించినందున ఆయా ప్రాంతాలలో సంభవించిన వరద నష్టానికి సంబంధించి నియోజకవర్గాల వారిగా నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో వరద నష్ట నివేదికలకు సంబంధించిన వివరాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాల్లో వరదల కారణంగా సంభవించిన పంట నష్టం, ఫస్ట్ నష్టానికి సంబంధించి స్పష్టమైన నివేదికలను సమర్పించాలని అన్నారు. ఇప్పటికే వరద రాష్ట్ర అంచనాలను సిద్ధం చేసినట్లయితే, ఎస్టీవో తో అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ షురూ: జిల్లా కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 09.**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డబుల్ ఓటర్లు ఉండకుండా చర్యలు చేపడతామని, ఒకరు ఒకటి కంటే ఎక్కువ కేంద్రాల్లో ఓటరుగా ఉన్నట్లయితే వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 4,49,302 మంది ఓటర్లు ఉన్నారని, వారి సౌకర్యార్థం 892 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్క బూత్‌లో 700%-%800 మందికి మించి ఓటర్లు ఉంటే అదనపు పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని పార్టీ ప్రతి నిధులను కోరారు. రాజకీయ పార్టీ




ప్రతినిధులు లేవనెత్తిన అనేక అంశాలపై అధికారులు సమాధాన మిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# భూ కక్షతో సోదరుడిపై హత్యాయత్నం కేసులో తమ్ముడికి ఐదేళ్ల జైలు శిక్ష

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 09.**

2022 సంవత్సరంలో నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలం రాచాపూర్ గ్రామానికి చెందిన జడ రజినీకాంత్ అనే వ్యక్తి, భూమి విషయంలో అన్న రాకేష్ తో గొడవ పడి, ఇష్టం వచ్చినట్లు అన్న పై దుర్భాష లాడి,కత్తితో దాడి చేసి తీవ్ర రక్త గాయాలు చేశాడని బాధితుని యొక్క భార్య లక్ష్మణచందా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత, నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీవాణి , సోమవారం నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని తెలిపినారు. నిర్మల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్



ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు మరియు విచారణ అధికారులు జి. రాహుల్ (ఎస్ఐ) మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అయిన ASI - డల్లు సింగ్, ప్రభాకర్ (HC), ఎన్.వినోద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆదర్శ కాలనీగా సీతారామపురం ఎమ్మెల్యే జీ ఎం ఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు ఇటీవల కాలనీలో తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కాలనీ ప్రజలు ఎమ్మెల్యే జిఎంఆర్ కు విజ్ఞాపన పత్రం అందించారు ఈ మేరకు మంగళవారం ఉదయం బల్దియ అధికారులతో కలసి కాలనీలో పర్యటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సీతారామపురం కాలనీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు ప్రధానంగా సిసి రోడ్లు అంతర్గత మురుగునీటి కాలువలు వీధి దీపాలు పార్కుల అభివృద్ధికి వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ సురేష్ ను ఆదేశించారు పైన పేర్కొన్న అభివృద్ధి పనులన్నింటినీ నిర్దేశించిన గడువులోగా పూర్తి



చేయాలని సూచించారు లో వోల్టేజి సమస్య ఎదురు కాకుండా వెంటనే నూతన ట్రాన్స్ఫార్మర్లు బిగించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కాలనీవాసులు పాల్గొన్నారు

# కోడెల పంపిణీ కోసం ఆన్లైన్ లో ధరఖాస్తుల స్వీకరణ : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఈ నెల 14న ఆదివారం ఉదయం 09.00 గంటలకు వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకున్న రైతులు ధృవీకరణ పత్రాలతో రావాలని సూచించారు. అర్హులైన ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాలని చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ తెలిపారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా చూసుకోవాలని సూచించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల చిత కంటికకిసాన్ నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్మూర్ లయన్స్ ఆసుపత్రి వైద్యాధికారి డా.పుణ్యరాజు 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్స కోసం పంపించారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్లు చాకులింగం, జీవన్, జోనల్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి పాల్గొన్నారు.




# మైనార్టీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొడ మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపల్ చందన ఆధ్వర్యంలో విద్యార్థులు తెలుగు భాషా దినోత్సవాన్ని జరిపారు. విద్యార్థులు తెలుగు భాషా యుక్తంగా నాటికలు, పాటలు, ఉపాన్యాసం కాళోజి కవితలు చెబుతూ తమ ప్రతిభను చూపారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ చందన ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చెక్కు లబ్ధిదారుకు అందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 09 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన పసుపుల గంగయ్య ఇటీవలే స్వర్గీయులైరూ వారు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేసుకున్నందున మంగళ వారం నాడు వారి నామిని పసుపుల సాయవ్వ పేరు మీద 6 లక్షల 51 వేల రూపాయలు మంజూరు అయినది వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో చెక్కు అందించారు వీరితో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఉన్నారు.



# గణపురం గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

భూపాల్ పల్లి జిల్లా ఘనపురం శాఖ గ్రంథాలయానికి ఉపాధ్యాయులు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి సుమారు 3000 రూపాయాల విలువ అయిన వివిధ రకాల పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథ పాలకులు మురళి అనిత కి అంద చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని స్వాతంత్రోధ్యమం లో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిది అని అన్నారు ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి గతంలో కరకపల్లి పాఠశాలలో అనేక ఏళ్లు పనిచేశారని ఘనపురం గ్రంథాలయం మీద ఉన్నా అభిమానం తో స్వంతముగ పుస్తకాలు కొనుగోలు చేసి అందించడం అభినందనీయం అన్నారు ప్రతీ ఒక్కరు గ్రంథాలయం కి వచ్చి పుస్తకాలు చదివి ఉత్తమ పాఠకులుగా ఎదగాలని అన్నారు పుస్తక ప్రియులు సతీష్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకుని ఘనపురం గ్రంథాలయానికి తమ వంతుగా పుస్తకాలు బహుకరన చేయాలని గ్రంథాలయాన్ని కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ మిత్రులు సామంతుల వీరన్న పాకాల శ్రీనివాస్ రెడ్డి అనిల్ కుమార్ నల్ల శ్రీధర్ రెడ్డి వెంగళ శ్యామ్ కుమార్ గురు తేజ యుగంధర్ పాల్గొన్నారు



# విద్యా రంగంలో జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం

## గురుపూజోత్సవంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిలుపు

## పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి సమాజంలో మరేదీ లేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ నిజామాబాద్ జిల్లాను విద్యా రంగంలో అగ్రభాగాన నిలుపుదామని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవగా, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టిన మీదట, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన 40 మంది ఉపాధ్యాయులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలు, జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రభుత్వ బడులలో చదివే పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే బృహత్ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ ఆదర్శ పాటశాల కమిటీల ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నారని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర బడ్జెట్లో 10 శాతం వరకు నిధులు రూ. 22 వేల కోట్లను విద్యా రంగానికి కేటాయించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, మౌలిక వసతుల పెంపు, కొత్త డైట్ మెనూ అమలు వంటి చర్యల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని అన్నారు. దీనిని గుర్తించిన అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడులలలో




చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారని, అన్ని పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ప్రభుత్వ బడులలో ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు ప్రీ–స్కూల్స్ ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. మార్కులు, ర్యాంకుల ప్రాతిపదికన కాకుండా దేశానికి భావిభారత పౌరులను అందించే సంకల్పంతో విద్యార్థులకు ఆయా సబ్జెక్టులతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, ధ్యానం, యోగా వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సులభంగా విద్యార్థులు ఆకళింపు చేసుకునే రీతిలో ఆధునిక పద్ధతుల్లో బోధన చేయాలని హితవు పలికారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక విద్యను అందిస్తూ, విద్యా శాఖ ఔన్నత్యాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని సూచించారు. సమాజ ప్రగతి, నడవడిక ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందని, దీనిని గుర్తెరిగి ప్రతి ఉపాధ్యాయుడు తమ విధులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని అన్నారు. జిల్లాలో విద్యా రంగం పనితీరు ఎంతో సంతృప్తికరంగా ఉందని, ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ బడులు పోటీ పడుతున్నాయని ప్రశంసించారు. అయితే, గతేడాది సాధించిన ఫలితాల కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు నమోదు చేసేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, వార్షిక పరీక్షలకు కనీసం ఆరు మాసాల ముందు నుండే నిర్దిష్ట ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ బడులలోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, క్రీడా మైదానాలు, సరిపడా తరగతి గదులు, ఆహ్లాదకర వాతావరణం, అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇంకనూ అవసరమైన బడులలో వసతుల మెరుగు కోసం ప్రభుత్వం జిల్లాకు రూ. 42 కోట్ల నిధులను కేటాయించిందని, సదుపాయాల కల్పన కోసం వీటిని వెచ్చిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులపై, చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ట్రిపుల్ ఐ.టీ, ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలలో ప్రవేశాలు పొందేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, అందుకే ప్రభుత్వం విద్యా హక్కుకు చట్టబద్ధత కల్పించిందని గుర్తు చేశారు. విద్యారంగంతోనే సమాజ ప్రగతి, అన్ని రంగాల అభివృద్ధి ఆధారపడి ఉంటాయని అన్నారు. దీనిని గుర్తిస్తూ, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మారుతున్న సామాజిక పరిస్థితులు, అధునాతన శాస్త్ర, సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త పద్ధతుల్లో విద్యను బోధించేలా ఉపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు నిత్య విద్యార్థిగా కృషి చేయాలని అన్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్), సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందింపజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు టి.హరిచరణ్, టి.సురేష్ కుమార్, డి.రవీందర్, సి.హెచ్.రాంప్రసాద్, స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు జి.రాజశేఖర్, ఎస్.మల్లేష్, బి.శ్రీనివాస్ రాజు, ఓ.శ్రీనివాస్, ఎం.ప్రశాంత్ కుమార్, ఎన్.శ్రీనివాస్, పి.గణేష్, హెచ్.స్రవంతి, సయ్యద్ అబ్దుల్ నయీం, పి.గంగాధర్, ఎం.సుజాత, ఏ.లక్ష్మీ నారాయణ, టి.సాయిలు, ఏ.స్వప్న, ఎస్జీటీలు, పీ.ఈ.టీలు బి.శివకుమార్, పెద్ది రమణ, షేక్ అబ్దుల్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నంబి శ్రీనివాస్, ఎన్.విజయలక్ష్మి, ఏ.రాజు, వి.సునీత, టి.వెంకటేశ్వర్లు, వై.శ్రుతిమ, అల్తాఫుద్దీన్ పర్వేజ్, డి.నరేంద్రశేఖర్, స్పెషల్ అవార్డ్స్ విభాగంలో సి.హెచ్.శంకర్, టి.సాయన్న, ఎండీ.హఫీజుద్దీన్, ఆదిల్ అహ్మద్, నెల్ల శ్రీనివాస్, జి.కిషన్, ఎస్.శ్రీనివాస్, డీ.సునీత, కె.సుజాత, ఏ.రమేశ్ లను ఘనంగా సత్కరించారు. సీతయ్య, నాగజ్యోతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూ భారతిలో నమోదైన సాదాబైనామాలు,ఇతర దరఖాస్తుల పై గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్ష

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి మంగళవారం గూగుల్ మీట్,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షి షా భూ భారతిలో నమోదైన సాదాబై నామాలు, ఎండోమెంట్ భూములు అసైన్డ్ ల్యాండ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు.గూగుల్ మీట్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ మండలాల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు,భూ పరమైన వివాదాలు,వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యు సదస్సులో వచ్చిన సాదాబైనామా,అసైన్డ్ లాండ్ కు సంబంధించిన దరఖాస్తులు ఎన్ని,అందులో ఎన్ని నోటీసులు జనరేట్ చేసి సర్వే ప్రక్రియ పూర్తి చేశారు,ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి,పెండింగ్ కి గల కారణాలను కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు.ఎక్కువ పెండింగ్ ఉన్న మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించి,వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.ఆర్డిఓ లాగిన్ లో ఉన్న విరాసిత్,మిస్సింగ్ సర్వే నెంబర్లు,పేరు,సర్ నేమ్,తదితర పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని తెలిపారు.ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి,భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలని,అదేవిధంగా భూ భారతి అప్లికేషన్లో నమోదవుతున్న సాదా బైనామాలు,వాటి పరిశీలన,ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.అంతకు ముందు గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ నెల 11న జిల్లాకు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనీ,జిల్లాలోని పలు కార్యక్రమాలకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్,పర్యాటక,సంస్కృతి పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు,ముఖ్యంగా భోరజ్ మండలం పిప్పర్ వాడలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం పూర్తయిన సందర్భంగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.బోథ్,ఇంద్రవెల్లి,ఆదిలాబాద్ రూరల్ లో పలు కార్యక్రమాలను




ప్రారంభించి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రివ్యూ మీటింగ్ కి హాజరవుతారని,అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు.ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,సబ్ కలెక్టర్,ఆర్డీఓ,అన్ని మండలాల తహసీల్దార్లు,ఏఓ,రెవెన్యు విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం చేసిన పనులివి! ఈ ప్రభుత్వం చేసిన తప్పులివి!

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

పట్టణంలోని ఒకటవ వార్డ్ యాపిల్ ఏరియాలో వార్డ్ ఇంచార్జ్ ఎండి అబ్బాస్, అధ్యక్షుడు వి నర్సయ్య ఆధ్వర్యంలో అప్పుడే మంచిగ ఉండే మా గ్రామం నుంచి పోరాటం అనే పత్రాలను గడపగడపకు వెళ్లి అందజేసి గత ప్రభుత్వం చేసిన పనులు ఈ ప్రభుత్వం చేసిన తప్పులను వివరిస్తూ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా అబ్బాస్, నరసయ్య లు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలలో మనకు మాట ఇచ్చి తప్పినవి మహిళలకు నెలకు 2,500, గ్యాస్ సిలిండర్ 5 వందలకే, వృద్ధులకు ప్రతి నెల 4వేలు పెన్షన్, రైతుబంధు కింద ఏడాదికి ఎకరానికి 15వేలు, కళ్యాణి లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని ఇవన్నీ ఇస్తామన్నారు దిక్కు దివాలా లేకుండా పోయిందని అన్నారు. మా ప్రభుత్వంలో బాలింత తల్లికి కూడా కేసీఆర్ కిట్ మగబిడ్డ పుడితే 12వేలు, ఆడుబిడ్డ పుడితే 13వేలు ఇచ్చామని ఈ ప్రభుత్వంలో అవేవీ లేకుండా పోయినయని అన్నారు. అలాగే రైతు చనిపోతే వారి కుటుంబానికి 5లక్షల రైతు భీమా దిక్కు లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ భాష కు పట్టం కట్టిన కాళోజీ

## మండల విద్యాధికారి నిజాముద్దీన్....

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణలో మంగళవారం ఉపాధ్యాయుల సమావేశంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్, కిశోర్ కుమార్ మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని కాళోజీ ఫోటో కు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.కాళోజీ జయంతి సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరించిన వాడే ఆరాధ్యుడు అంటూ కాళోజీ గర్వంగా తన కవిత సారాంశాన్ని ప్రకటించుకున్నారు. కళన్నగా ప్రసిద్ధులైన ఆయన గాంధీయవాది. మీదు మిక్కిలి సున్నిత మనస్కులు.తెలుగు అంటే ఆయనకు చాలా ఇష్టం.తెలంగాణలో జరిగిన గ్రంథాలయోద్యమంలో, భాషోద్యమంలో కీలక పాత్ర పోషించాడు. “బడి పలుకుల భాష కాదు, మనకు పలుకుబడుల భాష కావాలి”అని నినదించిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు. కాళోజీ నిజాం దౌర్జన్యలకు వ్యతిరేకం గా సాగిన పోరాటంలో విద్యార్థి నాయకుడిగా పలుపంచుకున్నాడు. ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అంటూ ఆలోచనాజ్యోతులను వెలిగించిన కాళోజి 2002 నవంబర్ 13న కీర్తిశేషులు అయ్యారు. ప్రజల పక్షం వహించిన కవి గానే కాదు ప్రజాకాంక్షలను ఎలిగెత్తి చాటిన అసలు సిసలైన ఉద్యమకారుడుగా ఆయన ఖ్యాతి అజరామరం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దండు శేఖర్,వి రామకృష్ణ,యన్ శివరాజ్,సూర్యకాంత్, ఈరన్న,శ్రీనివాస్,రవి కుమార్,ఖాసీంఅలీ,గంగాధర్, హన్మదాస్, మోహన్, వినోద్,కల్యాణి,అనిత, అమృత,స్వాతి,పద్మావతమ్మ, జ్యోతి, శోభారాణి, అమీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..




# పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది

## - కాళోజి నినాదం స్ఫూర్తిదాయకం

## కాలోజి చూపిన బాటలే సమ సమాజ నిర్మాణానికి మార్గం మంత్రి వాకిటి శ్రీహరి....

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ....నారాయణ పేట జిల్లా**

ప్రజాకవి కాళోజి నారాయణరావు తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు.మంత్రి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజి నారాయణరావు 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,సమ సమాజ నిర్మాణానికి కాళోజి బాటలు వేసారని,ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని,తెలుగు భాషా అభివృద్ధి, తెలంగాణ ఉద్యమం, ప్రజల అవసరాల కోసం కాళోజి నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు.పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అని నినదించిన కాళోజి జీవితం మొత్తం తెలుగు సాహిత్యానికి, ప్రజా సంక్షేమానికి అంకితం అయిందని మంత్రి శ్రీహరి పేర్కొన్నారు. వివక్ష, అన్యాయాలపై ధిక్కార స్వరం వినిపించిన మహనీయుడి చూపిన మార్గంలో ప్రజలకు సేవ చేయాలని ప్రతి ఒక్కరూ సంకల్పించుకోవాలని పిలుపునిచ్చారు.అంతకు ముందు కృష్ణ మండల యూత్ ప్రెసిడెంట్ షేక్ సర్ఫరాజ్ జన్మదిన పురస్కరించుకొని శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరిగినందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌కు అభినందనలు.- సేవా ఫౌండేషన్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు ఖాజా సిరాజుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను కలిసి గణేష్ నిమర్జనం శాంతియుతంగా నిర్వహించినందుకు,పోలీసులు చేసిన భద్రతా ఏర్పాట్లకు,ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడటానికి చేసిన కృషికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు మంగళవారం పుష్పగుచ్ఛం అందజేసి,శాలువా కప్పి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన వివిధ కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లు,సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని మరియు నిర్లక్ష్యపు ట్రాఫిక్‌ను నియంత్రించడానికి సాధ్యమైన చర్యలు తీసుకోవాలని సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు జిల్లా ఎస్పీని కోరారు.సాధ్యమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ సభ్యులు ఇమ్రాన్ ఖాన్,ముహమ్మద్ జావేద్ అహ్మద్,అస్లాం ఖాన్,సాజిద్ మెమన్,సమీర్ ఖాన్,షేక్ ఇస్మాయిల్,మోయిాద్ ఖాన్,తబ్రేజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు కొత్తగా రేషన్ కార్డుల అందజేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు మంగళవారం బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజయ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తాజాగా 10 గ్రామాలకు చెందిన 2258 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు, ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందించడమే ప్రభుత్వం లక్ష్యం అన్నారు, కొత్తగా రేషన్ కార్డులు అందడం పట్ల లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, నాయకులు కుందరం శ్రీనివాస్, మొహమ్మద్ యునుస్, కుంట సంతోష్ గౌడ్, గోపు ఉషన్న, విద్యాసాగర్, ధోన్ పాల్ సాయన్న, పురుషోత్తం, షేరు, నవీన్ కుమార్, దయాకర్, వినేష్ కుమార్, పిప్పేర అశోక్, సయ్యద్ మజారుద్దీన్ మెట్టు అశోక్, గోపు చిన్నయ్య పాల్గొన్నారు



## పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని బాల్కొండ మండలం చిట్టాపూర్ జడ్పి ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు.తెలుగు సాహిత్యం, వ్యాకరణాంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి, పుస్తక బహుమతులను ప్రధానం చేశారు. కాళోజీ జీవిత విశేషాలు సాహితీసేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సారెడ్డి, భృగు మహర్షి, రామారెడ్డి, శ్రీనివాస్, పద్మ, ప్రవీణ్, రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.



# నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

### -వరుసగా మంత్రుల రాజీనామాలు-ఇప్పటికే ముగ్గురు మంత్రుల రాజీనామా
### -దేశం విడిచేందుకు ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు

**ఖాట్మాండు,సెప్టెంబర్9(సమయజ్యోతి):**

బంగ్లాదేశ్ తరవాత ఇప్పుడు నేపాల్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు- చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. హిమాలయ దేశం నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ ఆ దేశ యువత చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. వేలాది మంది జనరేషన్ జెడ్ ఆందోళనకారులు సోమవారం దేశ రాజధాని కాఠ్మాండులో చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది. ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తో సహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు- వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్ కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు- సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థకు చెందిన ÷-లఫైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు- తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు- మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఓలి వైద్య చికిత్స నిమిత్తం దుబాయ్ వెళ్తున్నట్లు- ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 4వ తేదీన నేపాల్ ప్రభుత్వం సోషల్ మీడయాపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా మద్దతుదారులు ఆందోళనలకు పిలుపునిచ్చారు. వారి పిలుపుమేరకు యువత సోమవారం భారీ ఎత్తున నిరసనలు నిర్వహించారు. ఆ దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాని నివాసాలను చుట్టుముట్టారు. దీంతో పోలీసులు కాల్పులు జరపడంతో 19 మంది మృతి చెందారు. అయినప్పటికీ.. నేపాల్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం కూడా పెద్దఎత్తున యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచే పార్లమెంటు- వెలుపల రోడ్లని ఆందోళనకారులు నిర్బంధించారు. కలంకి వంటి ప్రాంతాలతోపాటు- మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఆందోళనకారులు రోడ్లను నిర్బంధించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మంగళవారం నేపాల్‌లోని భారత పౌరులకు కీలక సూచన జారీ చేసింది. భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటనలో నేపాల్‌లోని పరిస్థితిని గమనిస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపింది. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరు సహనంతో వ్యవహరించి, సమస్యలను శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నామని వెల్లడించింది. దీంతోపాటు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు- వెల్లడించింది. అత్యవసర ప్రయాణాలు తప్పించి, నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరింది. శాంతియుత వాతావరణం తిరిగి నెలకొనేంతవరకూ జాగ్రత్తలు తీసుకోవాలని విదేశాంగశాఖ కోరింది. నేపాల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రతే ప్రధానం అన్న నమ్మకంతో ఈ అడ్వైజరీని జారీ చేసింది. మొదట్లో ఈ ప్రదర్శనలు శాంతియుతంగానే జరిగాయి. కానీ, కొందరు ఆందోళనకారులు పోలీసు బ్యారికేడ్‌లను దాటి నిషేధిత పార్లమెంట్ ప్రాంతాల్లోకి వెళ్లారు. అక్కడ కొంతమంది నీటి బాటిళ్లు, చెట్ల కొమ్మలు పోలీసుల మీదకు విసిరారు. దాంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లతో స్పందించారు. ఒక దశలో పోలీసులు తట్టుకోలేక పార్లమెంట్ కాంపౌండ్‌లోకి వెనక్కి వెళ్లిపోయారు. ఈ గొడవలో 19 మంది చనిపోయారు. దీంతో ప్రభుత్వం పార్లమెంట్, ముఖ్య కార్యాలయాలు, రాష్ట్రపతి భవనం చుట్టూ కర్ఫ్యూ విధించింది.

# నేపాల్‌లో ముదరిన రాజకీయ సంక్షోభం

### దేశ అధ్యక్షుడు,ప్రధానులతో సహా మంత్రుల రాజీనామా
### కర్ఫ్యూను కూడా లెక్కచేయకుండా ఆందోళనలు

**ఖాట్మండ్,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

నేపాల్ లో రాజకీయ సంక్షోభం, యువత హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలి ,నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తమ పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. దీంతో ప్రధాని, నేపాల్ అధ్యక్షుడు రాజీనామా చేయక తప్పలేదు. నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తో సహా పలువురు అగ్రశ్రేణి రాజకీయ నాయకుల నివాసాలపై నిరసన కారులు దాడి చేయడంతో పాటు-, పార్లమెంటును ధ్వంసం చేయడంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధం, ప్రభుత్వం పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ప్రజల ఆగ్రహానికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి. భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమికూడి నిరసనలు తెలిపారు. సోషల్ మీడియాలపై నిషేధాన్ని ఎత్తివేసినట్లు- ప్రకటించినా అల్లర్లు ఆగలేదు. సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు- అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు- అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన,రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుం టున్నట్లు- ఆయన తెలిపారు. భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాడ్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఒలి రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసన కారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు- ఇంటికి నిప్పు పెట్టారు. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహల్, కమ్యునికేషన్ శాఖ మంత్రి పృధ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హోం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్ , లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగౌ, థెగో వంటి ప్రాంతాల లోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖట్మండు లోని బుదానీలకంఠ లో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో తన దాడిని పెంచింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ప్రధాని రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని, నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలి, నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరసలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించు కుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హోం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్ స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు.

# సంఘ్‌తో ఆరంభమైన రాజకీయ జీవితం

### -బిజెపిలో అత్యంత సీనియర్‌గా..నమ్మకస్తుడిగా పేరు-రాధాకృష్ణన్ ను ఎంపిక చేసి..గెలిపించిన ఎన్‌డిఎ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

బలమైన సంఘ్ నేపథ్యమున్న తమిళనాడు నేత సి.పి.రాధాకృష్ణన్ భారత 17వ ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. పార్టీకి అత్యంత విధేయుడిగా పేరుంది. ధన్‌ఖడ్ రాజీనామాతో ఏర్పడిన ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవడానికి భాజపా ఆయన్ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో నిలిపి గెలిపించింది. 1957 అక్టోబర్ 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో సి.కె. పొన్నుస్వామి -జానకి దంపతులకు రాధాకృష్ణన్ జన్మించారు. రాధాకృష్ణన్ 16 ఏళ్ల వయసులో తొలిసారి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, భారతీయ జన సంఘ్ సంస్థలతో కలిసి పనిచేశారు. ఆయన 1974లో సంఘ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ- సభ్యుడిగా కూడా వ్యవహ రించారు. ఆ తర్వాత భాజపాను స్థాపిం చడంతో దానిలో చేరారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు కోయంబత్తూర్ స్థానం నుంచి భారతీయ జనతా పార్టీ టికెట్‌పై పోటీ- చేసి 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. డీఎంకే నేత రామనాథన్‌ను నాడు ఓడించారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి గెలిచిన ముగ్గురు భాజపా ఎంపీల్లో రాధాకృష్ణన్ కూడా ఒకరు. రాజకీయ మార్పుల కారణంగా 1999లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆయన 55,000 ఓట్ల మెజార్టీతో గెలిచారు. రెండు సార్లు అటల్ బిహారీ వాజ్‌పేయీ సర్కారులో కేంద్ర మంత్రి అవకాశం త్రుటిలో చేజారింది. నాటి ప్రధానికి సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. ఐరాస 58 సెషన్‌లో పాల్గొన్న పార్లమెంటరీ బృందంలో ఆయన సభ్యుడు. 2003 అక్టోబరులో ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. మానవీయ, విపత్తు సహా సమన్వయంపై నాడు మాట్లాడారు. 2004 తర్వాత నుంచి ఆయన తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించలేదు. భాజపా తమిళనాడు శాఖకు ఆయన 2004, 2007లో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. రాధాకృష్ణన్ సేవలను గుర్తించిన మోదీ సర్కారు 2023లో ఝార్ఖండ్ గవర్నర్‌గా నియమించింది. దాదాపు ఏడాదిన్నర అక్కడ పనిచేసిన తర్వాత గతేడాది మార్చిలో తమిళిసై సౌందర రాజన్ రాజీనామాతో తెలంగాణ, పుదుచ్చేరి బాధ్యతలను ఆయనకే అప్పగించారు.




## ప్రవాస వాణిలో.. కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్ నగరం పంజాగుట్టలోని ప్రజా భవన్ లో మంగళవారం జరిగిన ప్రవాస వాణి కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల పలు సమస్యలు విని, వాటిని పరిష్కరించమని అక్కడి అధికారులకు సూచన చేశారు.

## ప్రజాకవి కాళోజి జయంతి సందర్భంగా నివాళ్ళు అర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు చిత్రాటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ఆర్డీఓ స్రవంతి,డీపీఆర్ఓ తిరుమల,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి

## ప్రతిపనీ సర్పంచ్ పర్యవేక్షణలో సాగాలి

**హైదరాబాద్,సెప్టెంబర్9(సమయజ్యోతి):**

త్వరలోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలను కుంటున్న ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేసేలా సర్పంచ్ వ్యవస్థను పటిష్టం చేయాల్సి ఉంది. గ్రామాలపై అదేపనిగా పెత్తనం చేయకుండా సాగాలి. కుల వృత్తులను, గ్రామాల్లో ఉపాధి అవ కాశాలను పెంపొదిస్తే తప్ప గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయలేం అని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరి శ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సి ఉంది. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్ లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందిం చుకునే వెసలు బాటు సర్పంచ్ లకు ఉండాలి. పల్లెల్లో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణ లోనే సాగుతోంది. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశు ధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచా యతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. ఇకపోతే గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామ మాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్ల మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధా రపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశు ద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బల పడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించు కోవచ్చని నిపుణులు అంటున్నారు. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థికభారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించు కోవాలని కోరుతున్నారు.ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని గతంలోనే సర్పంచులు సైతం అంగీకరించారు. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడు తున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసు కొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసు కోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. ఇంతకాలం వంద రోజుల పనులు చేపట్టని కూలీలకు ఏవిధంగా పని చూపించాలనే ఆలోచిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం పూరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించవచ్చు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

# ఈ ఫార్ములా..ఓ లొట్టపీసు కేసు

## -మరోమారు నోరు పారేసుకున్న కెటిఆర్-పాలమూరుకు దగా చేశారని రేవంత్‌పై విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

తనపై పెట్టిన ఫార్ములా-ఈ కేసు ఒక లొట్టపీసు కేసు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి చెప్పారు. ఈ విషయంలో లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం అని, సిఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్ష సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయి స్తారని చెప్పారు. హైదరాబాద్‌కి ఫార్ములా-ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు- ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి చేరాయని తెలిపారు. ఇందులో రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని అన్నారు. అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు- వేసినా ఏమీ చేయలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘా టించారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించ డానికి ప్రభుత్వం ఫార్ములా-ఈ కేసును ముందుకు తెచ్చిందని ఆరోపించారు. కానీ తాము మాత్రం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కెటిఆర్ స్పష్టం చేశారు. ఇకపోతే పాలమూరు ప్రాజెక్టు వెనుకబాటు-కు కాంగ్రెస్, టిడిపి కారణమని గతంలో సిఎం రేవంత్ రెడ్డి అన్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఆశతో పాలమూరు ప్రజలు 12 సీట్లు- ఇచ్చారని అన్నారు. జడ్చర్లలో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేసి ఇచ్చామని, మిగతా 10 శాతం పనులు పూర్తి చేస్తే 12 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ వచ్చి 22 నెలలు గడిచినా పాలమూరుకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో లో 10 మంది ఎమ్మెల్యేలు చేరారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారని, 10 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకోవడానికి మొహమాటం ఎందుకు? అని కెటిఆర్ నిలదీశారు. కాంగ్రెస్ లో చేరిన 10 మంది ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దురవస్థ వాళ్లదని ఎద్దేవా చేశారు. పిసిసి అధ్యక్షుడి స్టేట్ మెంట్ ను తాము సుప్రీంకోర్టు ముందుంచు తామని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్యలు తీసుకోవాల్సిందేనని సూచించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని సిగ్గులేకుండా పార్టీ మారలేదని చెప్తున్నారని మండి పడ్డారు. పార్టీ మారకుంటే బిఆర్ఎస్ఎల్పికి

# రాధాకృష్ణన్‌కు అభినందనల వెల్లువ

## రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మోడీ సహా విపక్ష నేతలు అభినందించారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ క్రమంలోనే రాధాకృష్ణన్‌కు శు భాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు ముఖ్యమంత్రులు, భాజపా నేతలు తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అభినందనలు తెలిపారు. మరోవైపు.. ఆయన సొంత రాష్ట్రం తమిళనాడులో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ దశాబ్దాల అనుభవం దేశ పురోగతికి దోహదపడుతుంది. ఆయన పదవీకాలం విజయవంతంగా, ప్రభావవంతంగా కొనసాగాలని - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షించారు. సమాజ సేవకు, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు రాధాకృష్ణన్ తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే, పార్లమెంటరీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని విశ్వసిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. సమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేత రాధాకృష్ణన్. ఆయన సూక్ష్మబుద్ధి, పాలనపారమైన అనుభవం పార్లమెంటరీ ప్రజాస్వామ్య బలోపేతానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నూతన ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ సంప్రదాయాల నైతికతను కాపాడుతారని ఆకాంక్షిస్తున్నాం. అధికారవర్గం ఒత్తిళ్లకు తలొగ్గకుండా.. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తారని ఆశిస్తున్నాం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం.. ఆయన పట్ల దేశ ప్రతినిధుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు.

# కెటిఆర్‌కు నీటిపారుదలపై అవగాహన లేదు

## మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

మల్లన్నసాగర్‌కు ఎల్లంపల్లి నుంచే నీళ్లొస్తాయని, కెటిఆర్‌కు నీటి పారుదలపై అవగాహన లేదని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ఒక ఫెయిల్డ్ ప్రాజెక్టు అని తాను గతం లోనే చెప్పినట్లు- గుర్తు చేశారు. మల్లన్నసాగర్ ఒక పెద్ద కుంభకోణమని అన్నారు. కెసిఆర్ కోసమే కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ నిర్మించా రని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేసింది ఒరిజినల్ ప్రాజెక్టు అని చెప్పారు. కెటిఆర్ ఫారెన్ మ్యాన్‌గా మాట్లాడుతున్నారన్నారు. పాత ప్రాజెక్టు ద్వారానే హైదరాబాద్‌కు నీళ్లొస్తాయని తెలిపారు. అదే విధంగా దేశంలో -టె-ండ్ సెట్టర్ గా ఉండాలని పనిచేస్తున్నామని చెప్పారు. విదేశాల్లో మంచి ఉద్యోగాలు సాధించేందుకు స్టూడెంట్స్‌కు స్కిల్స్ నేర్పిస్తామని వెల్లడించారు. 46 ఎటిసిలు స్థాపిస్తున్నామని, 46 ఎటిసి సెంటర్లలో 98 శాతం అడ్మిషన్లు అయ్యాయని చెప్పారు. ఫ్యాకల్టీని సమకూ ర్చాలని సిఎంను కోరామన్నారు. ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యం అని వివేక్ అన్నారు. టామ్ కామ్ సంస్థతో స్టూడెంట్స్‌కు శిక్షణ ఇచ్చేం దుకు కీలక ఒప్పందం కదుర్చుకున్నామని వెల్లడించారు. సాఫ్ట్ స్కిల్స్ ను టామ్ కామ్ నేర్పిస్తుందన్నారు. అక్కడ మనోళ్లకు లాంగ్వేజ్ సమస్య ఉండొద్దని ఉద్దేశంతో జర్మనీ, జపాన్ లాంగ్వేజ్ స్కిల్స్ నేర్పిస్తామని మంత్రి వివేక్ చెప్పారు

# వేగంగా శాసనమండలి పునరుద్ధరణ పనులు

## పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణములోని పాత అసెంబ్లీ పనులు చురుకుగా సాగుతున్నాయి. దీనిని మండలిగా మార్చేందుకు పునరుద్దరణ పనులు చేపట్టారు. తెలంగాణ శాసన పరిషత్ భవనం (హెరిటేజ్ బిల్డింగ్) పునర్నిర్మాణ పనులను తెలంగాణ శాసన పరిషత్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పరిషత్ డిప్యూటీ- ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో హెరిటేజ్ భవనం అయినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశాలు ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులను పరిశీలించడానికి వస్తారని, పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగంగా పూర్తిచేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆర్‌అండ్ బి అధికారులు, అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో అసెంబ్లీ స్పీకర్ చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.





# అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

## అక్రమ నిర్మాణంపై జిహెచ్ఎంసి నోటీసులు

**హైదరాబాద్,సెప్టెంబర్9(సమయజ్యోతి):**

ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్-18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండనున్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి. దివంగత నటు- డు అల్లు రామలింగయ్య 101వ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ వంటి సంస్థల కార్యాలయాలు ఈ భవనంలో ఉండనున్నాయి. అయితే, అక్రమ నిర్మాణాల కారణంగా ఈ భవనం ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ నోటీ-సులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అల్లు ఫ్యామిలీని టార్గెట్ చేస్తుందని కామెంట్లు- పెడుతున్నారు.

# ఎసిబికి చిక్కిన మహిళా టౌన్ ప్లానింగ్ అధికారి

## భారీగా లంచం తీసుకుంటుండగా పట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్9(సమయజ్యోతి):**

హైదరాబాద్ శివారులోని నర్సింగి మున్సిపాలిటీలో ఓ మహిళా అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మణిహారిక మంగళవారం లంచం స్వీకరిస్తుండగా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఓ బాధితుడికి చెందిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దస్త్రాలపై సంతకం చేసేందుకు మణిహారిక రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఆమెకు ఇప్పటికే కొంత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు- తెలిసింది. మిగిలిన మొత్తంలో భాగంగా రూ. 4 లక్షలు మంగళవారం తన కార్యాలయంలో స్వీకరిస్తుండగా, ముందస్తు సమాచారంతో అక్కడే మాటు-వేసిన ఏసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న అధికారులు, మణిహారికను అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఏసీబీ కోర్టులో హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.



# గచ్చిబౌలిలో 600 గజాల కబ్జా స్థలం స్వాధీనం

## హైడ్రా ఆపరేషన్‌లో పార్క్ స్థలానికి రక్షణ

**హైదరాబాద్,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

హైడ్రా ఏర్పాటైన నుంచి హైదరాబాద్ లో ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తోంది. కబ్జాకు గురైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షిస్తోంది. గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుంచి సెప్టెంబర్ 9న కాపాడినట్లు- హైడ్రా ప్రకటించింది. తెలంగాణ సెక్రటేరియట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ-కి చెందిన 24 ఎకరాల లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు- చేసింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేసి పార్కు స్థలాలుగా గుర్తించింది. అక్రమంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరిపిన వారిపై విచారణ మొదలు పెట్టింది. ఎవరు అమ్మారు, ఎవరు కొనుగోలు చేశారనే దానిపై దానిపై దర్యాప్తు చేస్తోంది. ఇంకా ఎన్ని స్థలాలు అక్రమంగా అమ్మినారో గుర్తించి కేసులు నమోదు చేయనుంది హైడ్రా. ఇటీ-వలే ఆగస్టు 25న జూబ్లీహిల్స్ లో వంద కోట్ల విలువ చేసే భూమిని హైడ్రా కాపాడింది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ-కి ప్రజావసరాల కోసం ఉద్దేశించిన భూమి 20 ఏళ్లుగా కబ్జాకు గురైందని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగించింది. మొత్తం వంద కోట్ల రూపాయల విలువైన 2 వేల గజాల స్థలాన్ని కాపాడారు హైడ్రా అధికారులు.

# హవాలా మార్గంలో నైజీరాయాకు డబ్బు


## ఈగిల్ దాడుల్లో 3కోట్ల పైచిలుకు డబ్బు స్వాధీనం

**హైదరాబాద్,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

పలు రాష్ట్రాల్లో తెలంగాణా ఈగల్ టీం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. ముంబై, ఢిల్లీ, రాజస్థాన్, అహ్మదాబాద్, పుణె, హైదరాబాద్, గోవా ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి నైజీరియా సహా ఇతర దేశాలకు హవాలా ద్వారా నగదు పంపేందుకు సహకరిస్తున్న 20మందిని అరెస్ట్ చేసింది. నిందితులు మనీ లాండరింగ్ కు పాల్పడుతూ విదేశాల్లో ఉన్న డ్రగ్ డాన్లకు సహకరిస్తున్నట్లు- తేల్చారు. వీరంతా డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చిన సొమ్మును నైజీరియా తరలిస్తున్నట్లు- గుర్తించారు. 20 మంది నిందితుల నుంచి ఇప్పటి వరకూ రూ. 3 కోట్ల 84 వేల హవాల డబ్బును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. హైదరాబాద్ లో డ్రగ్స్ ను అరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీ-ంను ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. ఇటీ-వల హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా ముసుగులో పలు కంపెనీల్లో పెద్ద ఎత్తున డ్రగ్స్ తయారీ చేస్తున్న ముఠాను పోలీసులు ఛేధించారు. ఇక్కడ డ్రగ్స్ తయారు చేసి పలు రాష్ట్రాలు, దేశాలకు సరఫరా చేస్తున్నట్లు- తేల్చారు.

# తెలుగు సాహితీ ద్రష్ట విశ్వనాథ కవి సామ్రాట్ జయంతి

**విజయవాడ,సెప్టెంబర్9(సమయజ్యోతి):**



తెలుగుభాషకు నిధిలాంటి వారు విశ్వనాథగారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గురించి తెలియని తెలుగువారు ఉండరు. సెప్టెంబరు 10, 1895లో ఆయన కృష్ణా జిల్లాలో జన్మించారు. ఆయన రచించిన వేయిపడగలు నవల ఎంతో ప్రాచుర్యం పొందింది. దానిని దివంగత ప్రధాని పివి నరసిహారావు హిందీలోకి సహస్ర ఫణ్ పేరుతో అనువందించాక మరింత ప్రాచర్యం దక్కింది. కవి సామ్రాట్' విశ్వనాథ వారు తన రచనలలో కవిత్వం, నవలలు, నాటకీయ నాటకం, చిన్న కథలు, ప్రసంగాలు ఉన్నాయి. చరిత్ర, తత్వశాస్త్రం, మతం, సామాజిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, భాషాశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, స్పృహ అధ్యయనాలు, జ్ఞాన శాస్త్రం, సౌందర్యం, ఆధ్యాత్మికత వంటి అనేక రకాల విషయాలను కవర్ చేస్తుంది. ఈయన తిరుపతి వెంకట కవులు ద్వయానికి చెందిన ప్రముఖ తెలుగు రచయిత చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి విద్యార్థి. విశ్వనాథ ఆధునిక, శాస్త్రీయ శైలిలో, సంక్లిష్ట రీతుల్లో రాశారు. ఆయన ప్రసిద్ధ రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం, కిన్నెరసాని పాటలు (మత్స్యకన్య పాటలు),వేయిపడగలు నవల ఉన్నాయి. అనేక అవార్డులలో, ఆయన 1971లో పద్మభూషణ్ పురస్కారం, తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డును అందుకున్నారు. 20వ శతాబ్దంలోని ఆంధ్ర సాహిత్యంనకు, ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యమునకు పెద్ద దిక్కు. అతను చేపట్టని సాహిత్య పక్రియ లేదు – కావ్యాలు, కవితలు, నవలలు, నాటకలు, పద్యకావ్యాలు, ప్రయోగాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు, చరిత్రలు – అతను పాండిత్యము, ప్రతిభలు జగమెరిగినవి. విశ్వనాథ మాట్లాడే వెన్నెముక అని శ్రీశ్రీ అభివర్ణించారు. 'ఆధునికాంధ్ర జగత్తులో విశ్వనాథ ఒక విరాణ్మూర్తి. వచన కవిత్వం వినా అతను చేపట్టని సాహితీ పక్రియ లేదు. పట్టింది బంగారం చేయని పట్టూ లేదు. గేయం వ్రాసినా, పద్యం రచించినా, ముక్తం వ్రాసినా, మహా కావ్యాన్ని రచించినా విశ్వనాథ కృతిలో అతనుదైన ఒక వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. వాక్కులో, వాక్యంలో, శబ్దంలో, సమాసంలో, భావంలో, భావనలో, దర్శనంలో, విమర్శనంలో, భాషణంలో, భూషణంలో ఒక వైలక్షణ్యం వెల్లివిరుస్తుందని ఆచార్య జివి సుబ్రమణ్యం అనేవారు.తెలుగుతనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధప్రశస్తి అతను మొదటి రచనలలోనివి. విశ్వనాథ రచనలలో అతని పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి. తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షంనకు జ్ఞానపీఠ అవార్డు లభించినది. ఇది తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు. తమిళనాడులోని మదురై ప్రాంతం నేపథ్యంలో వచ్చిన నవల 'ఏకవీర'ను పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూటి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చింది.

# ఏజెన్సీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు

## అప్రమత్తంగా ఉండాలని వైద్యులహెచ్చరిక

**ఏలూరు,సెప్టెంబర్9(సమయజ్యోతి):**

వానాకాలంలో సీజనల్ వ్యాధులు చెలరేగితే ప్రజలకు కష్టాలు మరింతగా పెరుగుతాయి. యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా జిల్లాలోని మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్‌ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారని చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటివ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్న మవుతోంది. ఇప్పటికీ జిల్లాలో ఉన్న ప్రాథమిక, ఉప కేంద్రాల్లో సిబ్బంది సంఖ్య పరిమితంగా ఉన్నప్పటికీ వారు కూడా సరిగ్గా విధులకు హాజరు కాక పోవడం వల్ల గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షగా మారుతుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. సమస్యాత్మక గ్రామాల్లో దోమల నుంచి రక్షణ కోసం దోమతెరలను పంపిణీ చేశామని వైద్యాధికారులు తెలిపారు.

# బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాసర,సెప్టెంబర్9(సమయజ్యోతి):**



బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్22వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 3వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

## సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందచేత

**విజయవాడ,సెప్టెంబర్9(సమయజ్యోతి):**

ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతోంది.. అయితే, దసరా మహోత్సవాలకు హాజరు కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం అధికారులు, అర్చకులు.. ఆహ్వానించారు. క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన అధికారులు, అర్చకులు.. ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా అర్చకులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి అమ్మ వారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, అర్చకులు పాల్గొన్నారు. కాగా, బెజవాడ దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంపై ఆంధ్రప్రదేశ్ సర్కార్ ఫోకస్ పెట్టింది. దసరా మహోత్సవాల ప్రణాళికలు, భక్తుల రద్దీ నిర్వహణ, క్యూ లైన్లు, భద్రతా ఏర్పాట్లు–, పార్కింగ్, త్రాగునీరు, వైద్య సహాయం, శానిటేషన్ వంటి అంశాలపై ఇప్పటికే మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సమీక్షించారు. అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అమ్మలగన్నయమ్మ.. ఆమహాశక్తి.. విజయవాడ దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను వేగవంతం చేశారు అధికారులు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మహోత్సవాల కోసం చేపడుతున్న ఏర్పాట్లు–, భక్తుల రద్దీకి అనుగుణంగా వేసిన ప్రణాళికలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి దిశానిదేశం చేశారు. సెప్టెంబర్ 22 నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ ఏడాది పదకొండు రోజుల పాటు–, అమ్మవారు పదకొండు రకాల శోభాయమాన అలంకారాలలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. లక్షలాదిగా భక్తులు ఈ ఉత్సవాలకు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు.





# నాలుగు దశల్లో ఎపిలో స్థానిక ఎన్నికలు

## సన్నాహాలు చేపట్టిన కమిషన్

## ఇవిఎంల వాడకంపై చర్చిస్తామన్న కమిషనర్ నీలం సాహ్ని

**అమరావతి,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం నాడు అమరావతిలో ఎస్‌ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామ న్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మరోవైపు ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి మూడు నెలలు ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు– చేయాలని భావిస్తోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఇటీవల లేఖలు రాశారు. నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీ కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు– చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు. షెడ్యూల్ మేరకు 2025 అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల పక్రియ పూర్తి చేయాలి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రచురించాలి. నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. చివరకు అంటే.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాల్సి ఉంటుంది.



# పిఎస్‌ఆర్‌కు దక్కని ఊరట

## మరో ఆరునెలల సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**అమరావతి,సెప్టెంబర్9(సమయజ్యోతి):**

సీనియర ఐపీఎస్ అధికారి పీఎస్‌ఆర్ ఆంజనేయులుకు ప్రభుత్వం మళ్లీ షాక్ ఇచ్చింది. ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం జారీ చేశారు. ముంబైకి చెందిన నటి కుమారి కాదంబరి జత్వానికి వ్యతిరేకంగా నమోదైన కేసులో ఐపీఎస్ అధికారి.. అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు– గతంలో నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే. అయితే పీఎస్‌ఆర్ ఆంజనేయులు సస్పెన్షన్‌పై రివ్యూ కమిటీ–.. సెప్టెంబర్ 2వ తేదీన సమావేశమైంది. అందులో భాగంగా జత్వాని కేసులో తాజా పరిణామాలను ఈ రివ్యూ కమిటీ– పరిశీలించింది. సస్పెన్షన్ ఎత్తి వేస్తే.. ఈ కేసును ఆయన ప్రభావితం చేసే అవకాశాలున్నాయని ఈ రివ్యూ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలలపాటు– పొడిగించాలని ప్రభుత్వానికి రివ్యూ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అందుకు అనుగుణంగా సీఎస్ కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 2026, మార్చి8 వ తేదీ వరకు పీఎస్‌ఆర్ ఆంజనేయులుపై సస్పెన్షన్ పొడిగించినట్లు అయింది. ఇక ఇదే కేసులో ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటాపై ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్ వేటు– వేసింది.

# ఎపిలో పిడుగులతో కూడిన వర్షం

## రానున్న మూడ్రోజులు అప్రమత్తం

**అమరావతి,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

ఉపరితల ఆవర్తన ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులపాటు– పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయిన వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవి ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలు చోట్ల ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందించారు. పిడుగుపాటు–, భారీ వర్షాలు నేపథ్యంలో గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని సూచించారు. ఇక తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలలో.. భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడ వద్దని ప్రజలకు సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రకార్ జైన్ సూచించారు.

# ఎపిని పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు

## తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**

రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు బాగా అభివృద్ధి చేస్తున్నారని తెలంగాణకు చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. అభివృద్ధిని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. ఏపీకి ప్రధాని మోదీ రూ.లక్షల కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారు. నా పుట్టినరోజు నాడు ఏటా స్వామి వారి దర్శనానికి వస్తుంటా. గతేడాది యూనివర్సిటీలు కావాలని కోరుకున్నా. దేశంలోనే 3 పెద్ద డీమ్డ్ వర్సిటీ–లు నడిపిస్తున్నా. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి హయాంలో పదేళ్లలో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధిని కేసీఆర్ చేశారు. హైదరాబాద్‌కు మల్టీ నేషనల్ కంపెనీలను కేటీఆర్ తీసుకొచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగాలేదు. గతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్ వచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మొత్తం రివర్స్ అవుతోంది. తెలంగాణ వాళ్లు ఏపీలో ఆస్తులు కొని వ్యాపారాలు చేస్తున్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే పాతరోజులు వస్తాయని మల్లారెడ్డి అన్నారు.

# చెత్తపన్ను వేసినా తొలగని చెత్త

## చెత్త డబ్బుల్లోనూ మాయాజాలం

## మంత్రి నారాయణ ఘాటు విమర్శలు

**నంద్యాల,సెప్టెంబర్ 9(సమయజ్యోతి):**



గత ప్రభుత్వం చెత్తపన్ను వసూలు చేసింది కానీ చెత్తను తరలించలేదని పురపాలక మంత్రి నారాయణ అన్నారు. చెత్త పన్నులను కూడా మళ్లించిన ఘనత వారిదని ఎద్దేవా చేశారు. పారిశుద్యంలో కూడా పైసలు రాబట్టారని అన్నారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తరలించకుండా అలాగే వేదిలేశారని విమర్శించారు. మంగళవారం నంద్యాల జిల్లా డోన్‌లో డంపింగ్ యార్డ్‌ను మంత్రి నారాయణ, డోన్ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం వదిలేసిన చెత్తను అక్టోబర్ 2 లోపు రీసైక్లింగ్ చేస్తాం. 2014–19లో చంద్రబాబు 10 వేస్ట్ ఎనర్జీ ఎ÷–లాంట్స్ ఇచ్చారు. దీంట్లో ఒకటి గుంటూరు, మరొకటి విశాఖపట్నంలో పూర్తయ్యాయి. అవగాహన లేక వైకాపా ప్రభుత్వం 8 వేస్ట్ ఎనర్జీ ఎ÷–లాంట్‌లను నిలిపివేసింది. గత ప్రభుత్వం చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పులను కడుతూ, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. వచ్చే ఏడాది మార్చిలోపు రాష్ట్రంలో టిడ్కో గృహాలను పేదలకు అందిస్తాం. రాష్ట్రంలో ఉన్న 123 మున్సిపాలిటీల్లో వైకాపా ప్రభుత్వం వార్డుల విభజనను అస్తవ్యస్తంగా చేసింది, వాటిని సరిచేస్తాం అని మంత్రి పేర్కొన్నారు.



# మేము కేవలం క్రీడాకారులం

సంఘటనపై ఎలా స్పందించాలో తెలియలేదు ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసింది అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు బెంగళూరు విషాదంపై దినేష్ కార్తీక్ స్పందన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన తర్వాత బెంగళూరులో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4, 2025న జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. లోపల ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, వెలుపల అభిమానులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆర్సీబీ ఫ్రాంఛైజీ, ఆటగాళ్లు స్పందించకపోవడంపై కూడా చాలామంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై చాలా నెలల పాటు మౌనంగా ఉన్న ఆర్సీబీ బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్, ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్‌లో మొదటిసారి మాట్లాడారు. ఆ రోజు జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకుంటూ.. ఆ విషాదం తమ ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసిందని చెప్పారు. ఆటగాళ్లు ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో తెలియని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. “మేము బెంగళూరులో ఉన్నాము. మేము ఒక ఈవెంట్‌కు వెళ్లమని చెప్పారు. కానీ మేము అక్కడికి వెళ్ళినప్పుడు మమ్మల్ని వెనక్కి పంపించారు. అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు. మేము కేవలం క్రీడాకారులం. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎలా స్పందించాలో తెలియదు. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నాను” అని దినేష్ కార్తీక్ చెప్పారు. ఆ విషాదం తర్వాత ఆటగాళ్లంతా మౌనంగా ఉండిపోయారని కార్తీక్ తెలిపారు. “ఆర్సీబీకి అంత పెద్ద అభిమానుల బలం ఉంది. కానీ, ఆ సంఘటన మా సంబరాలన్నింటినీ నాశనం చేసింది. నేను చూసిన వాటిలో అది అత్యంత బాధాకరమైన విషయాలలో ఒకటి. ఈ దుర్ఘటన జరిగిన దాదాపు మూడు నెలల తర్వాత ఆగస్టు 28న ఆర్సీబీ దీనిపై స్పందించింది. బాధితుల కుటుంబాలను ఆదుకోవడానికి ఒక కార్యక్రమాన్ని ప్రకటించింది. “జూన్ 4న తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలందరికీ నా హృదయపూర్వక సానుభూతి. మీరు పడిన బాధను నేను ఊహించలేను. ఈ క్లిష్ట సమయంలో మీకు శక్తి ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను” అని ఆయన పేర్కొన్నారు. ఆర్సీబీ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా, అభిమానుల భద్రత కోసం ఒక మానిఫెస్టోను ప్రకటించింది: 1. ఆర్థిక సహాయానికి మించిన మద్దతు: బాధిత కుటుంబాలకు వేగంగా, పారదర్శకంగా సహాయం అందిస్తుంది. 2. సురక్షితమైన వాతావరణం కల్పించడం: స్టేడియం అధికారులు, క్రీడా సంస్థలు, లీగ్ భాగస్వాములతో కలిసి గ్రూప్ నిర్వహణ ప్రోటోకాల్‌లను రూపొందిస్తుంది. 3. కమ్యూనిటీలకు అవకాశాలు కల్పించడం: గ్రామీణ కర్ణాటకలోని సిద్ధి కమ్యూనిటీతో ప్రారంభమైన సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుంది. 4. స్వతంత్ర పరిశోధన, సేఫ్టీ పై పెట్టుబడి: ఫ్యాన్-సేఫ్టీ ఆడిట్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, మైదానంలో పనిచేసే సిబ్బందికి గ్రూప్ మెయింటెనెన్స్, అత్యవసర ప్రతిస్పందనపై ప్రతేడాది ట్రైనింగ్ ఇస్తుంది. 5. అభిమానుల జ్ఞాపకాలను శాశ్వతం చేయడం: బెంగళూరులో ఆర్సీబీ అత్యంత గొప్ప అభిమానుల పేర్లు, కథలు, స్ఫూర్తిని గౌరవించడానికి ఒక ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేస్తుంది. 6. క్రీడల ద్వారా భవిష్యత్తును నిర్మించడం: జట్టుపై విశ్వాసం కేవలం స్టాండ్స్‌కే పరిమితం కాకుండా, స్టేడియంలో ఉద్యోగాలు కల్పించడం, స్థానిక ప్రతిభను పోషించడం, భవిష్యత్ క్రీడా నిపుణులకు మద్దతు ఇస్తుంది. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నానని అన్నారు.

# గిల్ కంటే సంజూ శాంసన్ స్ట్రైక్‌రేట్ ఎక్కువ

## టీమిండియా మాజీ క్రికెటర్ ఆర్‌పీ సింగ్

ఆసియా కప్ 2025 బరిలోకి దిగే టీమిండియా కాంబినేషన్‌పై సర్వత్రా చర్చ జరుగుతున్న క్రమంలో మాజీ క్రికెటర్ ఆర్‌పీ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కంటే వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అయిన సంజూ శాంసన్ స్ట్రైక్‌రేట్ మెరుగ్గా ఉందని తెలిపాడు. టీ20 ఫార్మాట్‌లో ఫియర్‌లెస్ అప్రోచ్‌తో ఆడుతున్న భారత జట్టు.. శుభ్‌మన్ గిల్ నైపుణ్యాన్ని నమ్ముకుంటుందా? లేక స్ట్రైక్‌రేట్‌ను పరిగణలోకి తీసుకుంటుందా? అనేది చూడాలని ఆర్‌పీ సింగ్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. మరికొద్ది గంటల్లో ఆసియా కప్ 2025 టోర్నీకి తెరలేవనుంది. తొలి మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్ జట్లు తలపడనున్నాయి. బుధవారం(సెప్టెంబర్ 10) యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఈ టోర్నీ కోసం సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. శుభ్‌మన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా, శివమ్ దూబే రీఎంట్రీ ఇవ్వగా.. శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా దక్కాయి. దాంతో టీమిండియా కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతేడాదిగా భారత టీ20 జట్టుకు శుభ్‌మన్ గిల్ దూరంగా ఉండటంతో సంజూ శాంసన్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. 10 ఇన్నింగ్స్‌ల్లో 3 శతకాలతో సత్తా చాటాడు. శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో ఓపెనర్‌గా ఎవరు? ఆడుతారనేది చర్చనీయాంశమైంది. వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌నే ఓపెనర్‌గా ఆడిస్తారనే సంకేతాలను టీమిండియా మేనేజ్‌మెంట్ ఇచ్చింది. ఇన్నాళ్లు ఓపెనర్‌గా ఆడిన సంజూను మళ్లీ మిడిలార్డర్‌లో ఆడిస్తారా? లేక బెంచ్ పరిమితం చేస్తారా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఎందుకంటే మరో వికెట్ కీపర్ జితేష్ శర్మకు లోయరార్డర్‌లో మెరుగైన రికార్డ్ ఉంది. ఈ క్రమంలోనే సంజూ శాంసన్ కంటే శుభ్‌మన్ గిల్ స్ట్రైక్‌రేట్ చాలా తక్కువగా ఉందని ఆర్‌పీ సింగ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో అన్నాడు. ‘బ్యాటింగ్ ఆర్డర్‌లో టీమిండియాకు మరో తలనొప్పి ఉంది. ఎందుకంటే వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌ను కచ్చితంగా ఆడించాలి. అతను ఐపీఎల్‌లో ఓపెనర్‌గా విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడాడు. స్ట్రైక్ రొటేట్ చేయగల ఒక ఆటగాడు జట్టుకు అవసరం. అందుకు శుభ్‌మన్ గిల్ సరిగ్గా సరిపోతాడు. కానీ శుభ్‌మన్ గిల్ స్ట్రైక్ రేట్ (139.28) సంజూ శాంసన్ కంటే గొప్పగా లేదు. ఇది టీమిండియకు సవాలా? లేక శుభ్‌మన్ గిల్ నైపుణ్యాన్ని నమ్ముకొని బ్యాటింగ్ కాంబినేషన్‌ను ఎంపిక చేస్తారా? అనేది చూడాలి. అయితే స్ట్రైక్‌రేట్ మెరుగుపర్చుకునేందుకు శుభ్‌మన్ గిల్‌కు ఈ టోర్నీ మంచి అవకాశం ఉంది. నేను భారత టీ20 జట్టు గురించి మాత్రమే చర్చిస్తున్నాను. ఐపీఎల్‌లో మాత్రం శుభ్‌మన్ గిల్ మెరుగ్గా ఆడాడు,” అని ఆర్‌పీ సింగ్ చెప్పుకొచ్చాడు.



# ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి టీమిండియా

## - గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు - తుది జట్టులో జితేశ్ శర్మకు అవకాశం దక్కేనా? - కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే..!? - ఆసియా కప్ పై టీమిండియా తీవ్ర కసరత్తు

ఆసియా కప్‌లో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశ ఎదురుకానుంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ ఒక స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. వరుణ్ చక్రవర్తి స్పిన్ బాధ్యతలు చేపట్టనుండగా, ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, శివమ్ దుబే కూడా జట్టులో స్థానం సంపాదించారు. సంజూ శాంసన్‌ను కాదని జితేశ్ శర్మకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. టీమిండియా మిస్టీరియస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కి మళ్లీ మొండిచేయే దక్కనుంది. ఆసియా కప్ టీమిండియా ఆరంభ మ్యాచ్‌లో ఊహించని మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్‌లో ఆడిన తర్వాత మళ్లీ ఇప్పటి వరకు కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడిందే లేదు. అయితే, దుబాయ్ వేదికగా జరిగే ఆసియా కప్‌లో అయినా తన సత్తా చూపాలని కుల్దీప్ భావించినా.. ఇక్కడా నిరాశే మిగిలేట్టు ఉంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ కేవలం ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగాలని అనుకుంటోంది. ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ – యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌లో టీమిండియా స్పిన్ అటాక్‌లో వరుణ్ చక్రవర్తి ఒక్కడే ఉంటాడని తెలుస్తోంది. వరుణ్‌తో పాటు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా బౌలింగ్ చేయనున్నాడు. ఇంకా అవసరమైతే అభిషేక్ శర్మ సేవలు కూడా ఉపయోగించుకుంటామని బీసీసీఐ గతంలోనే చెప్పింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ 11లో ఉండడు అనే చెబుతున్నాడు. “అతను చాలా ప్రొఫెషనల్ అథ్లెట్. ఇంగ్లండ్ టూర్‌లో మ్యాచ్‌లు ఆడకపోయినా నిరంతరం కష్టపడ్డాడు. అతను తన శిక్షణలో దృష్టి పెట్టి, లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నాడు. ఇప్పుడు మన చేతిలో ఉన్నది ట్రైనింగ్ సమయంలో గడిపే ప్రతి ఓవర్‌కి అర్థవంతమైన ఉద్దేశం ఇవ్వడం మాత్రమే” అని మోర్కెల్ అన్నాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టులో ఆల్‌రౌండర్లదే హవాగా మారింది. స్పిన్ ఆల్‌రౌండర్, పేస్ ఆల్‌రౌండర్లనే ప్లేయింగ్ 11లో ఎంపిక చేస్తున్నారు. కేవలం టీ20లే కాకుండా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా గంభీర్ ఇదే వ్యూహాన్ని అమలు చేసి వాషింగ్టన్ సుందర్‌కి ఛాన్స్ ఇచ్చాడు. ఆసియా కప్‌లో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌తో పాటు శివమ్ దుబేని మూడో ఆల్‌రౌండర్‌గా ఫిట్ చేస్తున్నారు. రవీంద్ర జడేజా టీ20ల నుంచి రిటైర్డ్ అయిన తర్వాత ఆ స్థానాన్ని దుబేతో ఫిల్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. యూఏఈపై జరగనున్న తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్‌ను పక్కనబెట్టి యువ ఆటగాడు జితేశ్‌ని బరిలోకి దింపాలని టీమిండియా చూస్తోంది. నెట్ సెషన్‌లో కనిపించిన దాని ప్రకారం జితేశ్‌తో ఎక్కువ కీపింగ్ ప్రాక్టీస్ చేయించారు. సంజూ ఓపెనర్ స్థానాన్ని శుభమన్ గిల్‌తో భర్తీ చేసి జితేశ్‌ను నెంబర్ 7లో ఆడించాలని గౌతమ్ గంభీర్ చూస్తున్నట్లు అర్థమవుతోంది. బౌలింగ్ విభాగంలో జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ మెయిన్ సీమర్లుగా రానున్నారు. మూడో పేసర్‌గా హర్షిత్ రాణా ఎంపికపై ప్రస్తుతానికి ఎలాంటి క్లారిటీ లేదు. మొదటి మ్యాచ్ నుంచే రాణాని ఎంపిక చేయడం ఎందుకనే ఆలోచనలో బీసీసీఐ ఉంది. మొత్తం మీద ముగ్గురు సీమర్లు, ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో టీమిండియా రేపు యూఏఈపై బరిలోకి దిగనుంది.



# కేకేఆర్‌లో నాకు గౌరవం దక్కలేదు

## అందుకే కేకేఆర్ నుండి బయటకు వచ్చా -శ్రేయాస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్ ఆ వెంటనే జట్టును వీడాడు. అసలు కేకేఆర్ నుంచి ఎందుకు బయటకు వచ్చాడని అప్పట్లో తెగ రూమర్స్ వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వాటన్నింటికి క్లారిటీ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌లో తనకు లభించిన గౌరవం కేకేఆర్‌లో లేదని తెలిపాడు. పంజాబ్ జట్టులో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలిగానని, కేకేఆర్‌లో మాత్రం చర్చల్లో భాగస్వామినే కానీ పూర్తి స్వేచ్ఛ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఐపీఎల్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న శ్రేయాస్ అయ్యర్.. కోల్‌కతా నైట్ రైడర్స్‌కి ట్రోఫీ అందించి బయటకొచ్చాడు. కేకేఆర్ ఫ్రాంఛైజీనే అయ్యర్‌ని వదిలేసిందని కొందరు అంటుంటే.. తానే బయటకు వచ్చానని శ్రేయాస్ అయ్యర్ అంటున్నాడు. పంజాబ్ కింగ్స్‌లో దక్కిన గౌరవం.. కేకేఆర్‌లో లేదంటూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చి వెంట్రుకవాసిలో టైటిల్‌ను కోల్పోయిన శ్రేయాస్ అయ్యర్.. కేకేఆర్‌లో తాను పూర్తిగా ఇమడలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. చర్చల్లో భాగంగా మాత్రమే ఉన్నానని, కానీ పూర్తి స్థాయి స్వేచ్ఛ దక్కలేదని చెప్పాడు. అయితే, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్, కోచ్‌లు మాత్రం తన మాట వినాలనే తపన చూపారని.. అందుకే కెప్టెన్సీలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నానంటూ వెల్లడించాడు. నేను కెప్టెన్‌గా, ఆటగాడిగా జట్టుకు చాలా ఇస్తాను. నాకు గౌరవం దక్కితేనే అన్నీ సాధ్యమవుతాయి. పంజాబ్ కింగ్స్‌లో అదే జరిగింది. అక్కడ కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు.. అందరూ నాకు అండగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన ఉత్సాహంతో జట్టులో చేరినప్పుడు వాళ్లంతా నా మాట వినాలనే తపన చూయించారు. ఆ కారణంతోనే మైదానంలో, బయటా నేను స్పష్టమైన నిర్ణయాలు తీసుకోగలిగాను. మేనేజ్‌మెంట్, కోచ్‌లతో జరిగే ప్రతి మీటింగ్‌లో పాల్గొని వ్యూహాత్మకంగా సహకరించడం నాకు చాలా ఇష్టం” అని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్ బయటకు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, తాను తీసుకున్న నిర్ణయం వెనుక తెలియని బాధ ఉందని శ్రేయాస్ మాటల్లోనే తెలిసింది. కేకేఆర్‌లో కెప్టెన్‌గా వ్యవహరించినప్పటికీ, పంజాబ్‌లోలా పూర్తి స్వేచ్ఛతో వ్యవహరించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కేకేఆర్‌లో నేను చర్చల్లో భాగమే అయినా.. పూర్తిగా ఇమడలేక పోయాను. కానీ ఇప్పుడు ఉన్న స్థాయికి రావడానికి మాత్రం చాలా కష్టపడ్డాను అని శ్రేయాస్ అయ్యర్ వెల్లడించాడు. ఐపీఎల్, దేశవాళీ, వన్డే క్రికెట్‌లో రాణించిన శ్రేయాస్ అయ్యర్‌ను బీసీసీఐ పూర్తి స్థాయిలో గుర్తించకపోవడం బాధాకరం. ఐపీఎల్ తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఛాన్స్ ఇవ్వని బీసీసీఐ, ఆసియా కప్ 2025 స్క్వాడ్‌లో కూడా మొండిచేయి చూయించింది. శ్రేయాస్‌ను కావాలనే పక్కనబెడుతున్నారన్న విమర్శలు ఎక్కువవ్వడంతో.. ఆస్ట్రేలియా ఏతో జరిగే అనధికారిక నాలుగు రోజుల టెస్టు సిరీస్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేశారు.

# హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్

## హైదరాబాద్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా చిరు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్లు- నిర్వహించనున్నట్టు- సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరు-పవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు- అని ముందే ఊహిస్తున్నాయి. టీజర్, గ్లింప్స్, సాంగ్స్‌కు భారీ రెస్పాన్స్ రావడం వలన ఈ క్రేజ్ మరింత పెరిగింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నట్టు- సమాచారం. అంతేకాదు, డ్యూయెల్ పాత్ర పోషించినట్టు- ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రం ద్వారా పవన్ తన ఫ్యాన్స్‌కి మళ్లీ మాస్ ట్రీ-ట్ ఇవ్వాలని ఫిక్స్ అయిపోయాడు. ఇటీ-వల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షవ ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేస్తున్నాయి . ఓజీ బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవెల్‌లో ఉండబోతుందని టాక్. ఈ సినిమా కోసం థమన్ బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నాడట.




## ఎఐ సాయంతోల అశ్లీల కంటెంట్

హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్ బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి ఆఒ ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడుతోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్టు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు- హైకోర్టు తెలిపింది.





# యాక్సిడెంట్ వార్తలు అబద్ధం - నటి కాజల్

అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్టులు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.

ల

## మమ్ములను శతృవుల్లా ఎందుకు చూస్తున్నారు మేమేం తప్పు చేశాం.. నటుడు మోహన్ లాల్


అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఇటీవల ఎన్నికయ్యారు. ఆమె కంటే ముందు ఆ పదవిలో ఉన్న మోహన్‌లాల్ తాను రాజీనామా చేసేందుకు దారితీసిన పరిస్థితుల గురించి తాజాగా మాట్లాడారు. తనతో పాటు, తన కార్యనిర్వాహక కమిటీ-లోని ఇతర సభ్యులను చాలామంది శత్రువుల్లా చూస్తున్నారన్నారు. అధ్యక్షుడు అనేది కేవలం ఒక పదవి. ఏదైనా సమస్య వస్తే దానికి అధ్యక్షుడు ఒక్కడే కారణమా? చాలామంది నాపై శత్రుత్వం పెంచుకున్నారు. అలాఅని అందరూ నన్ను ద్వేషించారని నేను చెప్పడం లేదు. ఏదేమైనా నన్ను శత్రువులా ఎందుకు చూస్తున్నారో ఇప్పటికీ అర్థంకావడంలేదు. నాతోపాటు- రాజీనామా చేసిన ఇతరవ్యక్తులు తిరిగికమిటీ-లోకి వస్తారా, లేదా అనేదిపూర్తిగా వారి నిర్ణయం. అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్‌ను ఎన్నుకోవడంగొప్ప విషయం. ఎందుకంటే గతంలో మహిళలుచర్చించలేకపోయిన విషయాలు ఇప్పుడు వారు సంకోచం లేకుండా చర్చించుకోవచ్చు. 'అమ్మ'కు సపోర్ట్ ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధంగానేఉంటాను అని తెలిపారు. ఇకఅసోసియేషన్ ఆఫ్ మలయాళంమూవీ ఆర్టిస్ట్స్‌కు నాయకత్వంవహించడానికి యువకులు ఎందుకు ముందుకురావడం లేదనే ప్రశ్నకు మోహన్‌లాల్ సమాధానమిచ్చారు. 'యువకులు ముందుకురావాలని మనం అనుకుంటే సరిపోదు. వారు బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. బహుశా వారికి అంత సహనం లేదేమో' అని తెలిపారు. మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని ఆ నివేదికలో హేమ కమిటీ- పేర్కొంది. దీంతోఅసోసియేషన్ ఆఫ్ మలయాళంమూవీ ఆర్టిస్ట్స్ అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్ రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మందిసభ్యులు ఉన్న మొత్తం పాలకమండలి తమ పదవుల నుంచివైదొలిగింది.



# క్రిష్-4 సీరిస్‌కు రెడీ అంటున్న హృత్రిక్

## బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన

## చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆదరణను సొంతం చేసుకున్న



విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు- హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం ప-÷-టటొ-చ్చు. వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 'క్రిష్' సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో 'క్రిష్ 4' వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685